# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50 సంచిక : 10 వెల : రూ. 18/- పుటలు : 36

శ్రీ పరాభవ నామ సంవత్సరం, భాద్రపద - ఆశ్వయుజ మాసములు అక్టోబర్ : 2026




## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ...

## పాఠకులకు దసరా శుభాకాంక్షలు





శ్రీశారదాధామం : సెప్టెంబర్ 20,21 తేదీల్లో శ్రీ శారదాధామంలో ప్రధానాచార్యులకు రెండో విడత “పంచ పదీయ శిక్షణ” పద్ధతిలో పాఠ్య ప్రణాళిక తయారీ శిక్షణ జరిగింది. ఈ శిక్షణలో ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానాచార్యులు పాల్గొన్నారు. అఖిల భారతీయ యోజనలో భాగంగా పంచపదీయ పద్ధతిలో పాఠాలు బోధించే విధానం, దీని ఆధారంగా విద్యార్థులకు బోధన ఎలా చేయాలో ఇక్కడ శిక్షణనిచ్చారు. పంచ పదీయ పద్ధతిలో వున్న మెథడాలజీ మీద కూడా పరీక్ష నిర్వహించారు. అలాగే పంచపదీయ శిక్షణ విషయంలో ప్రబంధకులతో ప్రధానాచార్యులకు శిక్షణను ఇప్పించారు. ఈ రెండు రోజుల సమావేశాలలో విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వర రావు గారు, కార్యదర్శి అయాచితుల లక్ష్మణ రావు గారు, విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు గారు మార్గదర్శనం చేశారు.




జబల్‌పూర్:- విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ అఖిల భారతీయ కార్యకారిణి సమావేశాలు మూడు రోజుల పాటు జబల్‌పూర్ లోని సరస్వతీ శిక్షా పరిషత్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న విద్యాభారతి కార్యకారిణి సభ్యులు.

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5128, శాలివాహన శక సం. 1948, శ్రీ పరాభవ నామ సంవత్సరం భాద్రపద-ఆశ్వయుజ మాసములు

సంపుటి : 50, సంచిక : 10, అక్టోబర్ 2026, పుటలు : 36, వెల : రూ.18/-



యాజమాన్యం

**శ్రీ సరస్వతీ విద్యాపీఠం**

సంపాదకులు & ప్రచురణ కర్త

యస్.యల్.యన్.ఆచార్యులు

**సంపాదకమండలి**

**డా॥ అన్నదానం వెం.సుబ్రహ్మణ్యం**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

అన్నావఝ్జుల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు

శ్రీమతి అనఘా వెంకటలక్ష్మి

**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,

హైదరాబాద్-500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,

హైదరాబాద్ - 500086



**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

డి.డి./ యం.ఒ. ద్వారా

శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున

క్రింది చిరునామాకు పంపగలరు.

**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం.1-33, శ్రీశారదాధామము

బండ్లగూడజాగీర్,గండిపేట మండల్,రంగారెడ్డి జిల్లా

హైదరాబాద్ - 500 086.

ఫోన్ : 040-23316084

**e - mail :sphoortissvp@gmail.com**


## అమృతవాణి

శ్లో॥ సంతుష్టో భార్యయా భర్తా భర్త్రా భార్యా తథైవ చ ।

యస్మిన్నేవ కులే నిత్యం। కల్యాణం తత్ర వై ధ్రువమ్ ॥

**భావము :** ఏ వంశము లేదా కుటుంబములో భార్య వలన భర్త ప్రసన్నంగా ఉంటాడో అలాగే భర్త వలన భార్య ప్రసన్నురాలుగా ఉంటుందో ఆ వంశంలో నిత్యమూ శుభములే కలుగుతుంటాయి. దంపతులు పరస్పరము అప్రసన్నంగా ఉంటే ఆ యింట నిత్యమూ కలహమే కాపురము చేస్తుంటుంది.

## ఈ సంచికలో . . .


| | |
|---|---|
| సంపాదకీయము | ... 04 |
| బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో .... | ... 05 |
| జంతువుల పొడుపుకథలు | ... 08 |
| వైభవ భారతం - నాటకం | ... 09 |
| నిజాయితీకి ప్రతిరూపం | ... 11 |
| మనమింతగా పాడైపోయామా! | ... 13 |
| చిత్రమాలిక | ... 17 |
| శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు | ... 21 |
| లోకజ్ఞానం - 215 | ... 22 |
| ఆవేశంలో జరిగిన పొరపాటు కాదు... | ... 23 |
| INS "మహేంద్ర గిరి" యుద్ధనౌక | ... 27 |
| హల్దీఘాటి యుద్ధ విజయం | ... 28 |
| ఉక్కు మనిషి సర్దార్ పటేల్ | ... 29 |
| పూర్వవైభవం - పూర్వవిద్యార్థుల సంకల్పం | ... 31 |
| వార్తలు | ... 33 |



Printed & Published by SLN Acharyulu (Pasarti Mallaiah) on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 1-33,Sri Saradadhamam,Bandlaguda Jagir, Gandipeta Mandal, Rangareddy district, Hyd - 500086 (Publication Place) Editor : SLN Acharyulu (Dr. Annadanam Venkata Subrahmanyam)

# ఎఫ్.సి.ఆర్.ఎ సవరణ - ఆవశ్యకత

**భా**రత దేశంలో కొన్ని దశాబ్దాలుగా విదేశీ నిధుల సహకారంతో విద్య, వైద్యం, ప్రకృతి విపత్తులు, సామాజిక సేవ పేరుతో వేలాది ఎన్.జి.వో లు నడుస్తున్నాయి. వాటి సేవ గణనీయం. సమస్తమూ ప్రభుత్వం చేయడం సాధ్యం కాదు. అయితే చట్టబద్ధంగా, పారదర్శకంగా ఆ సంస్థలు చేస్తున్న కార్యకలాపాలను మనం స్వాగతించాలి. అయితే ఆ సంస్థలు చట్ట విరుద్ధంగా అవి ప్రకటించిన లక్ష్యాలకు వ్యతిరేకంగా దేశ ప్రయోజనాలకు హాని కలిగించే రీతిలో మతమార్పిడులు, సమాజ అస్థిరతకు, రాజకీయ ప్రభావాలకోసం దుర్వినియోగం చేసినప్పుడే ఎఫ్.సి.ఆర్.ఎ చట్టాన్ని నియంత్రించడానికి అవసరమైన సవరణలు చేయడానికి సిద్ధ పడ వలసి వస్తుంది. ఇప్పుడదే జరుగుతోంది. అయితే విదేశీ నిధులను పూర్తిగా నిషేధించడం ఈ సవరణ బిల్లు ఉద్దేశ్యం కాదు. పారదర్శకంగా ఆ ఎన్.జి.వో లు వాటి కార్యకలాపాలను నిర్వహించడం కోసమే. ఇందులో మత సంస్థల వ్యతిరేకత కూడ ఏ కోణానా కనిపించడం లేదు.

దేశంలోకి వచ్చే విదేశీ నిధుల మూలాలను తెలుసుకోవాలనుకోవడం సాధారణంగా ఆ దేశంలో జరగవలసిన పని. ప్రపంచంలో అనేక దేశాలలో దీనిని నియంత్రించే చట్టాలు కూడా ఉన్నాయి. భారతదేశం కూడా అదే పని చేస్తోంది. ప్రస్తుతం మనదేశంలో విదేశీ నిధులు పొందుతున్న NGO లు 52,156 ఉన్నాయి. ఇందులో 14,435 NGO లు మాత్రమే క్రియాశీలంగా ఉన్నాయి. నిధులు పొందుతూ నిష్క్రియంగా ఉన్నవి 15,225 సంస్థలు. అయితే మతమార్పిడులకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందు వల్ల సుమారు 6600 సంస్థల నమోదు రద్దయింది. మొత్తం మీద 22,496 NGO ల గుర్తింపు రద్దయింది. అయితే యీ చట్ట సవరణ బిల్లు ద్వారా ఆ NGO లన్నీ క్రియాశీలమై చట్ట బద్ధంగా వ్యవహరించాలనుకుంటే వాటి రిజిస్ట్రేషన్ ను పునరుద్ధరించుకోవాలి. సమాజ విద్రోహక చర్యలను అదుపులో పెట్టడం, విదేశీ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ బిల్లు ప్రధానోద్దేశ్యమని గమనించవలసి ఉంటుంది. అయితే మతపరమైన కార్యకలాపాలను కొనసాగించే కొన్ని సంస్థలు మాత్రము తాము దొరికిపోతామేమోనన్న భయంతో దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఇక కుహనా లౌకిక వాదులు, ఓటు బ్యాంక్ రాజకీయ వాదులు సరేసరి! వాస్తవానికి దేశీయ చట్టాలను ఉల్లంఘించే యే పని ఆమోద యోగ్యం కాదనే సత్యాన్ని సమాజం గుర్తించాలి. అయితే పార్లమెంటు లో ఈ బిల్లు అమలు కాకుండా విపక్షాలు అడ్డు పడడం వల్ల ఇది ఆగి పోయింది. అందరి ఆమోదంతో అమలు చేయాలనే ఆలోచనతో జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లుని అప్పజెప్పారు. ఆ జె.పి.సి. నివేదిక వచ్చేటంత వరకు వేచి చూడాల్సిందే!

## వికసిత భారత్ - సప్త ధార

**మ**న దేశాన్ని 2047 కల్లా వికసిత భారత్ గా అభివృద్ధి చేయాలని ప్రధాని మోదీ దేశ ప్రజల కొక పిలుపు నిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగష్టు 15న ఎర్రకోట బురుజుపై నుండి దేశ ప్రజల కలలను సాకారం చేయడానికి ఉత్పాదక రంగం నుండి ఆధ్యాత్మిక సాంస్కృతిక రంగం వరకు సరికొత్త ప్రయత్నాలు జరగడానికి సప్తధార శక్తి సమాహారంతో వెలుగు బాటను చూపించారు. దానికే ప్రధాని సప్తధార అని పేరు పెట్టారు. దేశానికింకా దిమాగీ నక్సల్స్ (మానసిక నక్సల్స్) ద్వారా పెను ప్రమాదం పొంచి ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేసారు. బానిస మనస్తత్వం నుండి బయటపడి వికసిత భారత్ వైపు వడి వడిగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. ప్రధాని దూరదృష్టికిది తార్కాణం. ఆ పిలుపును స్వీకరిస్తూ ఒక పౌరుడుగా దేశం పట్ల కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటూ నడుచుకుందాం! అదే దేశానికి శ్రీరామరక్ష.

★

ముఖ చిత్రకథనం

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ....



- డా॥ అన్నదానం వేం.సుబ్రహ్మణ్యం

శరదృతువు వచ్చిందంటే చాలు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతమంతా శారదలక్ష్మి శోభలతో ప్రకాశిస్తుంటుంది. ఈ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేశమంతటా మహిషాసురాది రాక్షస మూకలను మర్దన గావించిన జగన్మాతకు పూజలను చేస్తూ "దసరా" ఉత్సవాలు జరుగుతాయి. ఆ దసరా వేడుకలతోపాటు తెలంగాణ ప్రత్యేకతను తెలియజేసే బతుకమ్మ పండుగను తెలంగాణాలో జరుపుకుంటారు.




ఇది తెలంగాణ ప్రజల సాంస్కృతిక జీవనాన్ని ఆవిష్కరిస్తుంది. ఇంటింటా బతుకమ్మలు వెలుస్తాయి. వీధి వీధినా బతుకమ్మల నాడతారు. అడుగడుగునా బతుకమ్మ పాటలు వినిపిస్తుంటాయి. ఈ పండుగ ఇక్కడి పల్లెటూళ్లను ప్రఫుల్లము చేస్తుంది.

గ్రామీణులంతా ఒకచోట చేరడానికి, పరస్పర సమ్మేళనాలకు గుళ్లు గోపురాలు, తిరునాళ్లు, పండుగలు, పబ్బాలు వంటివి మన పూర్వీకులు కల్పించిన సదుపాయాలు. వీటి యందే దైవభక్తి, దేశభక్తి భావాలు పడుగుపేకల్లా అల్లుకొని ఉన్నాయి. ఈ పండుగల ద్వారా సామాజిక అసమానతలు అంతరించి అంటరానితనం వంటి దురాచారాలు రూపుమాసిపోయి, బీద, ధనిక వంటి తారతమ్యాలు తొలగిపోయి, కక్షలు, కార్పణ్యాలు కనుమరుగై ప్రేమ, ఆప్యాయతలు, మమతానురాగాలు వెల్లి విరుస్తాయి. అందుకే జన జీవనంలో ఈ విలువలు అంతరించకుండా, ఈ జీవన పద్ధతులు కనుమరుగు కాకుండా ఈ వేడుకలను కాపాడుకుంటూ ఉండాలి.

బతుకమ్మ పండుగకు ముందు బొడ్డెమ్మ పండుగ జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యే ఆశ్వయుజ శుద్ధ పాడ్యమికి సరిగా 26 రోజుల ముందు అంటే భాద్రపద శుద్ధ చవితి రోజునుండి యీ బొడ్డెమ్మ పండుగ ప్రారంభమౌతుంది. కొన్ని జిల్లాలలో భాద్రపద బహుళ పంచమినుండి మొదలుపెట్టి తొమ్మిది రోజుల పాటు చేస్తారు. ఇది కన్నెపిల్లలు వివాహం కావాలనే కోరికతో చేసే పండుగ. ఈ బొడ్డెమ్మను పేడతో గోపురాకారంగా చేసి పసుపు కుంకుమలతో పూజించి పెళ్లికాని పిల్లలు వర్తులాకారంగా దానిచుట్టూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ తిరుగుతుంటారు. ఈ బొడ్డెమ్మను గౌరీ రూపంగా భావిస్తుంటారు. కోస్తా తీర ప్రాంతంలో సరిగా యీ బొడ్డెమ్మ పండుగను పోలిన పండుగ వంటిదే అక్కడ కనిపిస్తుంది. సంక్రాంతి రోజులలో గొబ్బెమ్మను పెట్టి గౌరమ్మగా భావించి పెళ్లికాని పిల్లలు పూజించే పద్ధతిని అక్కడ మనం చూడవచ్చు. ఈ సందర్భంగా ఈ ఆడపిల్లలు వేసే అడుగులు, చప్పట్లు, వర్తులాకారంగా తిరిగే పద్ధతి పాటలలోని ఆ భావాలు అచ్చంగా ఒకేతీరుగా కనిపిస్తుంటాయి. ఈ విన్యాసము ఉత్తర

భారతదేశ మందలి మహిళలు చేసే గర్భానృత్యానికి సమానంగా ఉండటం కూడ మనం చూడవచ్చు. బొడ్డెమ్మ పూజను ఎవరు ఎప్పుడు ప్రారంభించినా "భాద్రపద బహుళ చతుర్దశి" నాడే కన్నె పిల్లలందరూ ఊరేగింపుగా తీసుకువెళ్లి

**నిద్రపో బొడ్డెమ్మ - నిద్ర పోవమ్మా**
**నిద్రకూ నూరేండ్లు నీకు వెయ్యేండ్లు**
**నిన్ను గన్న తల్లికీ నిండు నూరేండ్లు**

అని పాడుతూ నీళ్లల్లో వాలాడిస్తారు. అయితే ఆ సమయంలో వాళ్లు బియ్యంతో పరమాన్నం వండి తెచ్చుకొని దానిని ప్రసాదంగా పంచి పెట్టి అందరూ ఆరగిస్తారు. ఈ బొడ్డెమ్మ బతుకమ్మ అక్కగారనే భావన సమాజంలో ఉంది.

అలా బొడ్డెమ్మను విడిచి వచ్చిన మరుసటి రోజున అనగా భాద్రపద బహుళ అమావాస్య దానినే మహాలయ అమావాస్య అంటారు. అది పితృ అమావాస్య కాబట్టి ఆ రోజును విడిచి పెట్టి తరువాతి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మహర్నవమి వరకు తొమ్మిది రోజుల పాటు యీ బతుకమ్మను పూజిస్తారు. బతుకమ్మ పుట్టు పూర్వోత్తరాలను గురించి తెలియజెప్పే ఒక ప్రసిద్ధమైన బతుకమ్మ పాటను ఆచార్య బిరుదురాజు రామరాజు గారు సేకరించి పెట్టారు.

**శ్రీ లక్ష్మీ దేవియు చందమామ ।**
**సృష్టి బ్రతుకమ్మయ్యె చందమామ ।**
**పుట్టినా రీతిజెప్పె చందమామ ।**
**భట్టు నరసింహకవి చందమామ ।**
**ధరచోళ దేశమున చందమామ ।**
**ధర్మాంగుడను రాజు చందమామ ।**

ఈ బతుకమ్మ పాటను బట్టి చోళ దేశానికి రాజు ధర్మాంగుడు. ఆయన భార్య సత్యవతి. వారి నూరుమంది సంతానము శత్రువుల చేతిలో మరణించారు. రాజ్యమును కోల్పోయారు. ఆ దంపతులు చింతాక్రాంతులయ్యారు. అప్పుడు సత్యవతి లక్ష్మీదేవిని గురించి తపస్సు చేయగా ఆమె ప్రత్యక్షమై వరం కోరుకోమంది. లక్ష్మీదేవినే తన గర్భాన జన్మించమని వరం కోరింది. అప్పుడు లక్ష్మీ దేవి వారికి పుత్రికగా జన్మించింది. అప్పుడు ఋషి మునులు వచ్చి "బ్రతుకుగను ఈ తల్లీ జగతి సృష్టి బ్రతుకమ్మయ్యె అని ఆ బాలికను బతుకమ్మ అన్నారు. అంతే ఆనాటి నుండి తల్లిదండ్రులు బతుకమ్మ అని పిలిచారు. చుట్టు ప్రక్కల వారికి, అందరికీ ఆమె బతుకమ్మ అయింది. ఆ లక్ష్మీ దేవికోసం శ్రీ మహావిష్ణువు కూడ చక్రాంకుడు అనే పేరుతో జన్మించి ఇల్లరికం వచ్చాడు. పిల్లా పాపలతో అందరూ సుఖంగా ఉన్నారు. ఇదీ సంక్షిప్తంగా బతుకమ్మ వృత్తాంతం. అందుకే ఇళ్లల్లో సంతానం నిలవకపోతుంటే, పుట్టిన సంతానానికి బతుకమ్మ అని పేరుపెడతామని మొక్కుకుంటారు. సంతానం నిలవాలని కూడ భక్తి శ్రద్ధలతో ప్రార్థిస్తుంటారు. అలా నిలిచిన సంతానానికి బతుకమ్మ అని పేరుకూడ పెడతారు. ఇలా తెలుగునాట అందరి ఇళ్లల్లోనూ అందరి హృదయాలలోను బతుకమ్మ గొప్ప స్థానాన్ని సంపాదించుకుంది.

అయితే యీ బతుకమ్మను పూజించే పద్ధతి మహా వైభవంగా కనిపిస్తుంది. వెదురులేదా దుసేరు తీగలతో పళ్లెం లాగ చేస్తారు. వీలుకాకపోతే రాగి లేదా ఇత్తడి పళ్లెమును తీసుకొని ఆ సిబ్బిలో గుమ్మడి, బాదం, సొర ఆకులతో ఏదో ఒక ఆకును పరుస్తారు. గుమ్మడి పూలు, పరచి వానిపై తంగేడు, పైడి తంగేడు గునుగు, నువ్వు, రుద్రాక్ష, కట్ల గట్టు గౌరిమిడి, కాకర, బీర, గన్నేరు, పొట్ల, కాట్లాయి పువ్వులతో వర్తులాకారంగా ఎత్తుగా అందంగా గోపురం ఆకారంలో పేర్చుకుంటూ వస్తారు. చివరగా గుమ్మడి పువ్వును పెట్టి దానిపై పసుపుతో గౌరమ్మను చేసి గంధము, ఆకు, వక్కలు ఉంచి బతుకమ్మగా పూజాదికాలు నిర్వహిస్తారు. పూజా గృహంలోనే ఒక పీటపై పెట్టి ఉంచుతారు. సాయంకాలమయే సరికి పెద్దలు, పిన్నలు అనే తేడా లేకుండా స్త్రీలు తమకున్న విలువైన వస్త్రములను, ఆభరణములను ధరించి ఇంటి ముందో, లేదా కాలువ, చెరువు గట్టునో, గుడిముందో గుమికూడి ఆ బతుకమ్మల చుట్టూ చేరి వర్తులాకారంగా తిరుగుతూ అడుగులు వేసుకుంటూ చప్పట్లు కొడుతూ పాటలు పాడతారు. ప్రతి

పాదం చివరన "చందమామ", "ఉయ్యాలో" "ఉయ్యాలో" "కోలు" "గౌరమ్మలో వలలో" అనే పదాలలో ఏదో ఒక పదం వస్తుంటుంది. పాటలోని రాగానికనుగుణంగా చప్పట్ల తాళం, తదనుగుణంగా అడుగుల విన్యాసం ఓహో! చూడముచ్చటగా ఉంటుంది. కన్నుల పండువుగా ఉంటుంది. అందుకే ఆ వేడుకను చూడటానికి పురుషులు కూడ అధిక సంఖ్యలో వస్తుంటారు.

లక్ష్మీదేవియే బతుకమ్మగా అవతరించిందని ప్రసిద్ధి చెందినా ఆమెను గౌరమ్మగాను పూజించే పరిపాటి కూడ లోకంలో ఉంది. అంతేకాదు బతుకమ్మ అంటే లక్ష్మీ, పార్వతి, సరస్వతులనే ముగురమ్మల సమాహార రూపమని భావిస్తూ పాడుకొనే బతుకమ్మ పాట ఒకటి బహుళ ప్రచారాన్ని సంతరించుకుంది.

**"శ్రీ లక్ష్మీ నీ మహిమలూ-**
**గౌరమ్మ చిత్రమై తోచునమ్మా**
**భారతీ సతివయ్యు బ్రహ్మ కిల్లాలివై**
**పార్వతీ దేవివై పరమేశు రాణివై**
**పరగ శ్రీ లక్ష్మి వయ్యా-**
**గౌరమ్మ భార్యవైతివి హరికినీ॥"**

బతుకమ్మ కేవలం శ్రీలక్ష్మి అవతారమే కాక ఆమె జగన్మాత, జగజ్జనని అనే విశ్వ విశాల భావనలోకి మన మాతృమూర్తులు అడుగు వేయడం ఒక గొప్ప తాత్త్వికతకు సంకేతం. అంతేకాదు ఆధునిక కాలంలో వందే మాతర గీతాన్ని వ్రాసిన బంకించంద్రునికి కూడ ఈ భారత మాత త్రిమూర్త్యాత్మక స్వరూపంగానే భాసిల్లింది. అందుకే

**"త్వంహి దుర్గా దశ ప్రహరణ ధారిణీ**
**కమలా కమల దళ విహారిణీ**
**వాణీ విద్యా దాయినీ**
**నమామి త్వాం...."** అనే భావాత్మక గీతాన్ని ఆవిష్కరించాడు.

ఈ బతుకమ్మను పూజించే తొమ్మిది రోజుల్లో ఆరవనాటి పండుగను అట్లెము అని అంటారు. ఆరోజున బతుకమ్మను పేర్చుటగాని, ఆడుట గాని ఉండదు. అందులకు కారణమీనాటి వరకు తెలియరాలేదు. అలాగే తొమ్మిదవ నాటి బతుకమ్మను **"చద్దుల బతుకమ్మ"** అని అంటారు.

ఆట పూర్తయిన తరువాత ప్రసాదములు పంచి పెట్టుకొంటారు. ఫలహారములను వాయనములుగా ఇచ్చుకుంటారు. ఆ సమయంలో ముత్తైదువులు తోటివారి కులమును గాని, ఉచ్చనీచ తారతమ్యములను గాని, బీద ధనిక వ్యత్యాసములను గాని భాష, ప్రాంత భేదాలు గాను, గతంలో యేమైన జగడమాడి ఉంటే ఆ కయ్యాలను గాని పరిగణించక స్నేహ సూత్రములతో ప్రేమ బంధములతో వ్యవహరిస్తారు. అలా సామాజిక సమరసత వెల్లి విరుస్తుంది. వర్గ వైషమ్య రహిత సమాజ నిర్మాణానికి ఈ పండుగ బాటలు వేస్తుంది.

తొమ్మిదవనాడు బతుకమ్మను ఇళ్లనుండి ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువు గట్టునో, కాలువ గట్టునో బతుకమ్మలన్నిటినీ ఒకచోట పెట్టి వందల సంఖ్యలో స్త్రీలు సామూహికంగా ఆట ఆడి-పాటపాడి చివరకు నీళ్లల్లో వాలాడిస్తారు (నిమజ్జనం). ఈ వాలాడించడంలో ఈ దేవీ తత్వము- ప్రవాహ లక్షణం గలిగిన నీటి ద్వారా పలు పంట పొలములలో ప్రవేశించి వాటిని చల్లగా కాపాడమని, చెట్టు చేమను చక్కగా బతికించమని, ఆ నీటిని త్రాగిన ప్రాణకోటిలో విధ్వంస ప్రవృత్తి అంతరింపజేసి అందరినీ బతికించే తత్త్వం పెంపొందించమనే ప్రార్థనతో కూడిన భావన కూడ ఉంది.

పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతి తత్త్వానికి ప్రతీక. ఆమెకు కావలసినవన్నీ ఆమెనే సమకూర్చుకుంటుంది. ప్రకృతిని తల్లిగా, మాతగా ఆరాధించడం హిందూ సంస్కృతి. ఈ పండుగ సందర్భంగా ఎన్ని రకాల పూలను మనం ఉపయోగిస్తుంటామో ఆ మొక్కలను నాటి, పెంచి, పోషించడం స్త్రీలు తమ కర్తవ్యంగా భావించి ప్రకృతిని పరిరక్షిస్తుంటారు. ఆకారణంగా ప్రకృతి మాత శోషణకు గురికాదు, పోషణ పొందుతుంది. పర్యావరణ కాలుష్య రహితమవుతుంది. అలా బతుకమ్మను పర్యావరణాధి దేవతగా భావించవచ్చు.

బతుకమ్మ పాటలలో భక్తిపాటలు, పారమార్థిక పాటలు, చారిత్రక గీతాలు మాత్రమే కాక సమకాలీన పరిస్థితులను ప్రజలకు తెలియజెప్పి జాగృత పరచే సామాజిక స్పృహ కలిగిన గీతాలు కూడ చోటు చేసుకోవడం కద్దు. ముఖ్యంగా 1953లో జనగామలోను, 1956లో జడ్చర్లలోను జరిగిన రైలు ప్రమాదాల ఘట్టాలు ఇంకా అనేక చోట్ల స్థానిక సంఘటనలు బతుకమ్మ పాటల్లో చోటు సంపాదించు కున్నాయి.

కాని గ్లోబలైజేషన్ పేరుతో, పాశ్చాత్య సంస్కృతీ వ్యామోహంలో ఆధునిక స్త్రీలు ఈ బతుకమ్మ ఆటను ఆడటం తగ్గించి వేస్తున్నారు. నామోషీగా భావిస్తున్నారు. గొప్పతత్వాన్ని, సామాజికతను సంతరించుకున్న ఈ బతుకమ్మ పండుగ కళా కాంతులు తగ్గకుండా చూసుకోవాలి. తెలంగాణా అంతటా ప్రతి ఇంటికీ ప్రతి వీధికీ, బతుకమ్మ రావాలి. అందరినీ బతికించాలి. తానూబతకాలి. ★

# జంతువుల పొడుపుకథలు

- కొత్తపల్లి ఉమ,

1. పొడుపుకథ:
   నాకు పొడవైన మెడ ఉంటుంది. ఎత్తైన చెట్ల ఆకులను తింటాను.
   సూచన: నేను భూమిపై ఉన్న అత్యంత ఎత్తైన జంతువును.
   జవాబు: జిరాఫీ
2. పొడుపుకథ:
   నేను గంతుతాను. నాకు పొడవైన చెవులు ఉంటాయి.
   సూచన: నాకు క్యారెట్లు చాలా ఇష్టం.
   జవాబు: కుందేలు
3. పొడుపుకథ:
   నేను "అంబా" అని అరుస్తాను మరియు పాలు ఇస్తాను.
   సూచన: నేను పొలంలో లేదా పశువుల కొట్టంలో ఉంటాను.
   జవాబు: ఆవు
4. పొడుపుకథ:
   నా శరీరంపై చారలు ఉంటాయి మరియు నేను గుర్రంలా కనిపిస్తాను.
   సూచన: నేను ఆఫ్రికా ఖండంలో కనిపిస్తాను.
   జవాబు: జీబ్రా
5. పొడుపుకథ:
   నేను చాలా పెద్దగా, బూడిద రంగులో ఉంటాను. నాకు తొండం ఉంటుంది.
   సూచన: నాకు నీరు అంటే చాలా ఇష్టం.
   జవాబు: ఏనుగు
6. పొడుపుకథ:
   నేను ఈదగలను, కానీ నేను చేపను కాదు.
   సూచన: నేను "క్వాక్ క్వాక్" అని అరుస్తాను.
   జవాబు: బాతు
7. పొడుపుకథ:
   నేను గట్టిగా గర్జిస్తాను. నన్ను అడవికి రాజు అంటారు.
   సూచన: నాకు బంగారు రంగు జూలు ఉంటుంది.
   జవాబు: సింహం
8. పొడుపుకథ:
   నేను చిన్నగా ఉంటాను మరియు కీచు కీచు అని శబ్దం చేస్తాను.
   సూచన: పిల్లులు నన్ను వెంటాడుతాయి.
   జవాబు: ఎలుక

(తరువాయి భాగం 26వ పుటలో...)

విజ్ఞానం

# వైభవ భారతం - నాటకం



ఉపద్రష్ట లక్ష్మణసూరి

ప్రస్తుతం ప్రపంచం అనేక క్లిష్టమైనసమస్యలను ఎదుర్కొంటుంది భూ రాజకీయ ఉద్రిక్తలు యుద్ధాలు పర్యావరణ మార్పులు కాలుష్యం ఆర్థిక అస్థిరత ఉగ్రవాదం ఆరోగ్య సంక్షోభాలు ఇలా ఎన్నో ఎన్నెన్నో సమస్యలు పరిష్కారం ఒక్కటే. భారతదేశం హైందవ జీవన విధానం మిగిలిన దేశాలకు అణ్వాయుధాలు మన దేశానికి అక్షరాలే ఆయుధాలు.

సర్వేజనా: సుఖినోభవంతు అని కాంక్షించే ఏకైక చరిత్ర కలిగిన దేశంగా మన దేశం ప్రస్తుత క్లిష్టమైన సమస్యలకు పరిష్కార దిశగా ఎదుగుతూ విశ్వగురు స్థానాన్ని అలంకరించబోతోంది. ఇంతకీ మన దేశానికి ఉన్న బలాలు ఏంటి తెలుసుకుందామా? మరి అదిగో భరతమాత కొలువులో జరుగుతున్న వైభవ భారతం ను దర్శిద్దాం రండి.

భారత్ మాతాకీ జై !

(వేదిక మీద మధ్యలో భరతమాత వేషధారి అటు నలుగురు ఇటు నలుగురు కూర్చుని ఉంటారు.)

ఆదికవి వాల్మీకి, భౌతిక శాస్త్ర పితామహులు ఆర్యభట్ట, గణిత శాస్త్ర పితామహులు భాస్కరాచార్య,, వైద్యశాస్త్ర పితామహులు చరకుడు, నాట్య శాస్త్ర పితామహులు భరతముని, యోగ శాస్త్ర పితామహులు పతంజలి, యుద్ధ విద్య పితామహులు వశిష్ఠుడు, అర్థశాస్త్ర పితామహుడు చాణుక్యుడు.

అందరూ లేచి నుంచునే ఏకకంఠంతో

భరతమాతను కీర్తిస్తారు

అందరూ కలిసి .. **"రత్నాకర ధౌత పదాం హిమాలయ కిరీటి నీం బ్రహ్మ రాజర్షి రత్నాఢ్యాం వందే భారత మాతరం"**

**భారతమాత:** మీకందరికీ నా ఆశీస్సులు మీ మీ రచనల ద్వారా చిరంజీవులై వర్ధిల్లుతున్నారు ఆసీనులు కండి (వేదికకు ఒక పక్కగా భజన బృంద సభ్యులు నలుగురు కూర్చుని ఉంటారు వారు రామ భజన చేస్తారు)

**భరతమాత:** అంతా రామమయం ఈ జగమంతా రామమయం, భారతీయులకు రామనామస్మరణ లేనిదే ఒక్క పూటైనా గడవదు కదా అంతగా ఈ దేశాన్ని రామమయం చేసిన నీకు రామాయణం రాయాలన్న ఆలోచన ఎలా వచ్చింది.

**వాల్మీకి:** చెప్తాను తల్లి చెప్తాను ఒక రోజు నా ఆశ్రమానికి నారదుడు వచ్చారు వారిని నేను 16 మంచి గుణాలు కల వ్యక్తి ఈ ప్రపంచంలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించాను. దానికి నారదుడు లేకేం ఇక్ష్వాకు వంశంలో రాముడు అనే వ్యక్తి నీవు చెప్పిన అన్ని గుణాలతో రాజ్య పరిపాలన చేసి తరతరాలకు మార్గదర్శిగా నిలిచాడు అని చెప్పారు

వెంటనే నాకు రాముడి వ్యక్తిత్వాన్ని ఒక గ్రంథం గా ఈ ప్రపంచానికి పరిచయం చేశాను తల్లి బాల అయోధ్య అరణ్య కిష్కింధ సుందర యుద్ధ ఉత్తరకాండలతో 25 వేల శ్లోకాలతో రామాయణ గ్రంధాన్ని రచించాను మాత.

**భరతమాత :** అవును వాల్మీకి ఎలా జీవించాలి అంటే రాముడు లాగా అన్నట్టుగా సోదాహరణంగా వివరించిన నీ రామాయణ కావ్యం అద్భుతం అజరామరం ధర్మమంటే రాముడి జీవనమే రామో విగ్రహవాన్ ధర్మః అన్న విషయాన్ని నిరూపణ చేశావు వాల్మీకి.

**వాల్మీకి:** అవును మాత జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి ఎవరికైనా కన్నతల్లి పుట్టిన దేశం కంటే మించిన స్వర్గమే లేదని నా రామాయణ గ్రంథం ద్వారా ఈ ప్రపంచానికి తెలిపాను.

**భరతమాత:** రామాయణం చదవని వారు భారతీయులే

కాదు.

(భారతమాత వాల్మీకి మెడలో హారం వేసి సన్మానిస్తుంది. వాల్మీకి పాదాభివందనం చేస్తారు)

**భరతమాత :** భూమి చుట్టూ గ్రహాలన్నీ తిరుగు తున్నాయని చెప్తున్న కాలంలో దానిని ఖండించి సూర్యుడు చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయని నిరూపణ చేసావు. ఆర్యభట్ట నీ పరిశోధనలు వివరించు.

**ఆర్యభట్ట:** మాత ఈ విశ్వంలోని రహస్యాలని ఛేదించడానికి నేను ఎన్నో గణిత సూత్రాలను ఆవిష్కరించాను.

గణిత శాస్త్రంలో వాడే పై విలువ గురించిపరిశోధన కూడా చేశాను.

భూమి తన చుట్టూ తాను తిరుగుతుందని నిరూపణ చేశాను. కపిత్థా కారం భూగోళం అంటూ భూమి వెలగపండుల గుండ్రంగా ఉంటుందని చెప్పాను మాత.

చంద్రుడిపై భూమినీడ పడడం వల్ల గ్రహణాలు సంభ విస్తాయని దానిపై ఏకంగా పరిశోధనలే చేశాను. తదేకంగా ఆకాశాన్ని పరిశీలిస్తూ సూర్యుడు నుంచి గ్రహాల యొక్క దూరాన్ని కనుగొన్నాను మాత.

నా విషయాలన్నీ ఆర్యభట్టీ యం, సూర్య సిద్ధాంతం అనే రెండు పుస్తకాలలో పొందుపరిచాను.

**భారతమాత :** అవును ఆర్యభట్ట ఇప్పటి భారత దేశ సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి నీవే రాచబాటులు వేశావు.

నీ వారసులు తయారుచేసిన మొదటి ఉపగ్రహానికి ఏకంగా ఆర్యభట్ట అని నీ పేరే పెట్టారు.

**ఆర్యభట్ట :** ధన్యోస్మి మాత ధన్యోస్మి (అంటూ ఆర్యభట్ట భరతమాతకు నమస్కారం చేస్తారు భారత మాత సన్మానం చేస్తుంది)

**భారత మాత:** అన్ని శాస్త్రాలకు మూలం గణిత శాస్త్రం అటువంటి గణిత శాస్త్రం పై ఎన్నో పరిశోధనలు గావించి ఎన్నో ఆవిష్కరణలు ప్రపంచానికి అందించిన భాస్కరాచార్య నీ ప్రతిభ నీ ద్వారానే వినాలని కుతూహ లంగా ఉందయ్యా

**భాస్కరాచార్య:** నేను సిద్ధాంత శిరోమణి, లీలావతి బీజగణితం, గ్రహగణితం, గోళాధ్యాయం, కరణ కుతూహలం అనే గ్రంథాలు రాశాను మాత.

**భరతమాత :** ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేరే వారి పేర్లతో చదువుతున్న ఎన్నో సిద్ధాంతాల ఆవిష్కరణలు నీవేనన్న మాట.

**భాస్కరాచార్య :** అవును మాత భారతీయులు ఆత్మ విస్మృతిలో పడి భావదాస్యంతో వారి పూర్వీకులు ఎంత గొప్ప వారో మరిచిపోయారు తల్లి.

**భరతమాత :** వస్తువులు భూమి పై పడతాయి ఎందుకంటే భూమికి ఆకర్షణ శక్తి ఉంది అనే విషయం న్యూటన్ కంటే 500 ఏళ్ళ ముందే కనుగొన్నావు. నీ కూతురైన లీలావతి దుఃఖం పోగొట్టడానికి ఆమె పేరు మీదే లీలావతి అనే గ్రంథం కూడా రాసావు కదా.

**భాస్కరాచార్య:** అవును మాత అంకగణితం, బీజగణితం, జ్యామితి లాంటి అంశాలను నా కూతురు లీలావతి కోసం కథల రూపంలో రాసి ప్రతి సమస్యను హే లీలావతి అని ప్రారంభించాను.

**భరతమాత :** నీ సేవలకు గుర్తింపుగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఇస్రోవారు తమ ఉపగ్రహాలకు భాస్కరా-1, భాస్కర-2 అని నీ పేర్లు పెట్టి నీ సేవలను స్మరించుకుంటున్నారు.

**భాస్కరాచార్య:** నమో మాత నమో !

( సన్మానం )

**భరతమాత:** ఈమధ్య వార్షికోత్సవ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ధ్వని కాలుష్యం, సాంస్కృతిక కాలుష్యం తప్ప మన దేశం లో జన్మించిన సర్వ కళల సమాహారం అయిన పంచమ వేదం అయిన నాట్య శాస్త్రం ప్రతిబింబించటమే లేదు.

ఏం భరత ముని నీ నాట్య శాస్త్రం అంత కష్టమా .

**భరత ముని:** కాదు.

ఒకరే కవిత్వం, సంగీతం, నటన, శిల్పం ,చిత్రలేఖనం అన్నీ కలిపి ఒక సమగ్ర కళ గా ప్రదర్శించడానికి చాలా సాధన కావాలి తల్లి.

(తరువాయి భాగం వచ్చే సంచికలో ...)

# నిజాయితీకి ప్రతిరూపం

అక్టోబర్ 2, లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీజీల జయంతి

తేజస్విని

**పొ**ట్టివాడు గట్టివాడు అని తెలుగులో సామెత. ఆ మాట అక్షరాల నిజం. నెపోలియన్ పొట్టివాడు. ప్రపంచాన్ని ఒక ఊపు ఊపాడు. ఛత్రపతి శివాజీకూడ పొడుగరి కాదు. ఒక సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి కూడ పొట్టివాడే. నిజంగా వామనుడే. దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు త్రివిక్రమునిలాగా విజృంభించాడు. ఆయన మనస్సు కుసుమం వలె కోమలమైనది. కాని శత్రువుపట్ల వజ్రంవలె కాఠిన్యతను చూపగలుగుతుంది. అందుకే ఒక వైపు శాంతి విధాత. మరొక వైపు జాతి సారథి. సాటిలేని మేటి దేశభక్తుడు. ధైర్యంలో మేరునగధీరుడు. అందుకే భారతదేశ చరిత్రలో ఒక సముజ్జ్వల తారగా వెలుగొందాడు. "భారత రత్న"గా ప్రకాశించాడు.



1964 మే 27న పండిట్ జవహర్లాల్ పరమపదించిన తరువాత ఈ దేశానికి నెహ్రూ తర్వాత ఎవరు? అనే ప్రశ్న తల ఎత్తింది. కాంగ్రెసు నాయకులందరూ సమావేశమై సుదీర్ఘంగా ఆలోచించి, చర్చించి ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకొన్నారు. ఆయనే శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. శ్రీ శాస్త్రీజీ ఎంతటి వివాద రహితుడో, ఎంత నిష్పక్షపాతంగా వ్యవహరించేవారో అందరితోను ఎంత కలుపుగోలుగా ఉంటూండేవారో చెప్పడానికి ఆ ఒక్క సంఘటన చాలు. ఆ స్వభావమే వారి వ్యక్తిత్వాన్ని పెంపొందించింది.

ఒకసారి ఇంగ్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. ఒక పిల్లవాడు తండ్రి దగ్గరకు వచ్చి నాన్నా! క్రికెట్ మ్యాచ్ చూడాలని ఉంది పంపించవా? అనడిగాడు గోముగా. వెంటనే తండ్రి ఒక్కక్షణం ఆలోచించి నాయనా! నేను చాల బీదవాడిని. నా వేతనం నా కుటుంబ పోషణకు సరిపోతుంది. నిన్ను క్రికెట్ మ్యాచ్ చూడటానికి పంపించే ఆర్థిక స్థోమత నాకు లేదు అని చెప్పి ఊరుకున్నాడు. ఆ పిల్లవాడు మౌనంగా వెనక్కి తిరిగి గదిలోకి వెళ్లిపోయాడు. అతడే అనిల్ శాస్త్రి. ఆ తండ్రే శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. ఆ సమయంలో శ్రీ శాస్త్రీజీ కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవిని నిర్వహిస్తుండేవారు. ఇదీ వారి నిజాయితీ. నిరాడంబర జీవనం. జీవన పద్ధతి కూడ.

ఆ ఇంటి యజమాని ఇంట్లోకి ప్రవేశించాడు. భోజన సమయానికి భోజనానికి పిలిచింది ఇల్లాలు. భోజనం వడ్డిస్తోంది ఆ సమయంలో రేపటినుండి ఇంట్లో ఒక కూర మాత్రమే వండాలి. నేను మంత్రి పదవికి రాజీనామా నమర్పించాను. రెండు కూరలు వండుకుతినే ఆర్థిక స్థితి నాకు లేదు. కాబట్టి తక్షణమే దీనిని అమలు పరచండి అని చెప్పిన ఆ మహానాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి. అతని భార్యే లలితాదేవి. శ్రీ శాస్త్రీజీ నిరాడంబర జీవి. నిగర్వి. నిర్మోహి. అని చెప్పడానికి ఈ సంఘటన చాలు. ఆయన యెంతటి నిబద్ధత, ప్రామాణికత కలిగిన వ్యక్తియో మనమూహించవచ్చు. ఇది ఆనాటి తరంలోని నాయకుల లక్షణాలు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఒకసారి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ వద్ద, మరోసారి తమిళనాడులోను రైలు ప్రమాదాలు జరిగాయి. తమిళనాడులో జరిగిన ప్రమాదం చాలా ఘోరమైనది. వాస్తవానికి మంత్రికి ఆ ప్రమాదానికి యే విధమైన సంబంధము లేదు. కాని లాల్ బహదూర్ శాస్త్రి ఆ శాఖను తాను నిర్వహిస్తుండడం వల్ల ఆ శాఖలో జరిగిన ప్రతి పనికి తానే బాధ్యత వహించాలని భావించి ప్రతిపక్షాలు రాజీనామాను కొరకముందే తానే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా లేఖను సమర్పించారు. ఆ నిర్ణయాన్ని అందరూ ప్రశంసించారు. విధులను నిర్వహించడంలో అంత నిక్కచ్చిగా వ్యవహరించేవారు వారు. ఆయన జీవితంలో ఎన్నడూ పదవుల కోసం ప్రాకులాడలేదు. తాపత్రయం పడలేదు. దిగజారిపోలేదు. అలాగే ఎన్నడూ అవినీతికి పాలుపడలేదు. డబ్బులు సంపాదించుకోలేదు. అవినీతి అన్నది కలికానికి కూడ కనుపించదు వారి జీవితంలో, జీవితాంతము మచ్చలేని మనిషిగా మహామనీషిగా వెలిగాడు.

బాల్యంలో లాల్ బహదూరుకు తిలక్ అంటే గౌరవాభిమానాలెక్కువ ఆయునను చూడాలని వారి ఉపన్యాసాలను వినాలని ఉవ్విళ్ళూరేవారు. వారణాసిలో జరిగే తిలక్ గారి ఉపన్యాసానికి ఎంతో దూరంగా ఉన్న శాస్త్రీజీ దారి ఖర్చులకోసం అప్పుచేసి వెళ్లి విన్నాడు. అలాగే మరోసారి గాంధీజీ ఉపన్యాసం విని చైతన్యంతో పొంగిపోయాడు. అ క్షణమే తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేసుకోవాలని నిర్ణయించుకొని స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. 1921 లో మహాత్మాగాంధీ సహాయనిరాకరణ ఉద్యమానికి పిలుపునిచ్చి నప్పుడు లాల్ బహదూర్ పాఠశాలను బహిష్కరించి ఉద్యమంలో పాల్గొన్నాడు. బంధువులెంత చెప్పినా తన దృఢ నిర్ణయాన్ని మార్చుకోలేదు. బీదరికాన్ని కూడ లెక్క చేయలేదు. దేశభక్తి మూర్తీభవించిన వ్యక్తికి దేశంముందు ఏవీ లెక్కకు రావు. దేశంకోసం ముందు వెనుకలాలోచించకుండా అన్నీ వదులు కోవడానికి సిద్ధపడతాడు. కాశీ విద్యాపీఠంలో తత్త్వ శాస్త్రంలో విద్యార్థిగా చేరి 1926 లో శాస్త్రి పట్టా సంపాదించాడు. ఆ తరువాత యావద్దేశమే అతనికి

కార్యరంగమైంది. లాలా లజపతిరాయ్ స్థాపించిన "సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్ సొసైటి" అనే సంస్థలో సభ్యుడుగా చేరి జీవనపర్యంతం నిరాడంబరంగా జీవిస్తానని క్రమశిక్షణ కల్గియుండి నీతి నిజాయితీలతో జీవిస్తానని శపథం చేశాడు. దానికనుగుణంగానే ఆఖరి శ్వాసవరకు అలాగే జీవించాడు.

(తరువాయి భాగం 14వ పుటలో...)

పద్యం-పరమార్థం

# మనమింతగా పాడైపోయామా!



ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏభై యేళ్ళు గడచిపోయినై. ఆ సందర్భంలో ఒక కవిగారు ఓ మంచి కావ్యాన్ని వ్రాయాలనుకొన్నారు. అందరూ దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకొన్నారు. 15వ ఆగష్టు కార్యక్రమాలు వారూ చూశారు. స్వాతంత్ర్య సాధనకు జరిగిన ఉద్యమాల గురించి ఆలోచిస్తూ అలా కళ్ళు మూసుకొన్నారు. కొన్నేళ్ళు గడిచినై, గడిచినై. మళ్ళీ ఆగష్టు ఉత్సవం.

అప్పుడు కళ్ళముందు భారతమాత సాక్షాత్కరించింది. **పరమ సౌభాగ్య సముపేత భరతమాత** కనిపించిందని దండం పెట్టుకొన్నాడు. కాని ఆమె ముఖంలో విషాదం. ఆ కవి హృదయం కదలిపోయింది. "చెమ్మగిల్లిన నీ కన్నులు చూచి నా చిత్తం క్షోభిస్తుంది తల్లీ!" అని ప్రణమిల్లాడు కవి. అప్పుడు ఆ తల్లి ఆత్మఘోష ముప్పయి పద్యాలలో వినిపించింది. అందులోని ఒక పద్యం చూద్దాం!

సీ॥ **అవినీతినే నిత్యమాహారమున మెక్కి**
**మదమెక్కి దున్నలై మసలువారు**
**స్వార్థమే సకలార్థ సాధనమ్మని యెంచి**
**చెలగి దుష్కృత్యముల్ సేయువారు**
**చట్టాల కనులకు పట్టుగంతలుగట్టి**
**పగలే దోపిడికి పాల్పడెడువారు**
**దుడ్డుకమ్ముడు వోయి గొడ్డళ్లతో తలల్**
**నరికి నిర్భీతిగా తిరుగువారు**

తే॥ **కుటిల తంత్రాలతో ఓట్లు కొల్లగొట్టి**
**అడ్డదారుల గద్దెల నాక్రమించి**
**నీతి సూత్రాలు వల్లించు నేతలగని**
**కడుపురగులుచు నున్నది కవి కుమార!**

ఓ కవికుమారా! ప్రతిరోజు అవినీతినే అన్నంగా తిని మదమెక్కి దున్నపోతుల్లా తిరుగుతున్నారు. అన్నిటికన్నా ముఖ్యము స్వార్థమే అని భావించి (తన కడుపు క్రిందికే అన్నీ లాక్కొంటూ) చెలరేగిపోయి పాడు పనులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఏర్పాటు చేసుకొన్న చట్టాలకు అందమైన పట్టువస్త్రాలను గంతలుగా కట్టేసి పట్టపగలే దోపిడీలకు పాల్పడుతున్నారు. డబ్బుకమ్ముడుపోయి గొడ్డళ్లతో తలలు నరికి నిర్భయంగా తిరుగుతున్నారు.

ఇలాగా మోసపు-కపటపు తంత్రాలతో ఓట్లు కొల్లగొట్టి, అడ్డదారుల్లో గద్దెలను (అధికారాన్ని) ఆక్రమించి, ఈ సింహాసనాల మీద కూర్చొని సుద్దపూసల్లాగా నీతి సూత్రాలు నాయకులు వల్లిస్తుంటారు. ఇటువంటి వారిని చూచి నా కడుపు మండిపోతున్నది.

కవికుమారా! అని సంబోధించి భారతమాత ఈ విధంగా తన ఆత్మఘోష వినిపించింది. ఆ ముప్పయి పద్యాలలో ఇలాంటి రంగాలే ఉన్నాయి.

ఎఱ్ఱకోట మీద జెండా ఎగిరింది గాని కష్టజీవి కష్టాలు తగ్గలేదు. పసిపిల్లలు ఎదగాల్సిన విధంగా ఎదగడంలేదు. ఆస్తి పంపకాల దగ్గర సోదరులు తన్నుకు చస్తున్నారు. చెప్పుడు మాటలకు తలవాల్చుతున్నారు. ధనం కోసం తండ్రిని కొడుకు, కొడుకును తండ్రి చంపుతున్నాడు. త్రాగుడు వద్దన్న భార్యను భర్త తన్ని పంపిస్తున్నాడు. పిచ్చి తిరుగుళ్లకు మరిగి కుటుంబాలు నాశనం చేసుకొంటున్నారు. తల్లి పసిబిడ్డను అమ్ముకొంటున్నది. పాలులేక బిడ్డ కడుపు నింపక ఓ తల్లి దుఃఖిస్తున్నది. ఎంగిలాకుల మీద యెగబడి పిల్లలు మెతుకులు తింటున్నారు. కన్నబిడ్డలను సాకలేక తల్లి ఏడుస్తున్నది. తిండికి లేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.

రైతన్న కష్టాలు చెప్పలేనన్ని. పట్టుబట్ట నేసే నేతన్నకు కట్టుబట్టలు లేవు. యువత నిరుద్యోగంతో అంగలారుస్తున్నది. కులం, వర్గం, వర్ణం, ప్రాంతం, మతం ఇవన్నీ కొరివి

దయ్యాల్లా పట్టుకొని ప్రజలను పీడిస్తున్నవి. ఒక్క గ్రామంలోనూ గ్రామస్వరాజ్యం లేదు.

అలనాటి స్వాతంత్ర్య సంగ్రామం తలుచుకొంటే శరీరం పులకరిస్తుంది. అర్థబలం, అంగబలం, ఆశ్రమశక్తి, శాస్త్రవాఙ్మయం ఇన్ని ఉన్న ఆంగ్లేయులను హడలగొట్టి నిలిచిన నా పుత్రులు ఈ విధంగా ఎందుకు మారారు? ఏమీ లేని గాంధీజీ హడలగొడితే తెల్లోళ్ళ లాగులు తడిసిపోయాయి కదా! చెరసాలలో యోధానుయోధులను ఎందరినో పెట్టి, ఎందరినో హింసించిన వారు వెళ్ళిపోయారు కదా!

నాడు భర్తలు జైళ్ళకు వెళ్ళగా భార్యలు వారిని అనుసరించారు. రచయితలెందరో దేశభక్తిని ప్రబోధించారు. విద్యార్థులు ఎగసి ఉద్యమాల్లో దూకినారు. ఉద్యోగులు, అనేక వృత్తులవారు కదను త్రొక్కి ముందుకు సాగితే తెల్లదొరల గుండెలు ఝల్లుమన్నాయి. దిక్కుతోచని తెల్లదొరల తనం తెల్లమొగం వేసింది.

పోతూ పోతూ ఇక్కడి జాతుల మధ్య, కులాల మధ్య, పాలకుల మధ్య చిచ్చుబెట్టి పోయారు. దేశాన్ని చీల్చి పోయారు.

సరే! ఇన్ని కష్టాలు నా బిడ్డలు పడ్డారు. కాని ఈ అవినీతి, అరాచకం, కుటుంబస్పర్థలు, అర్థవాదులు, అధికారవాదులు, భోగవాదులు.... దివ్య స్వాతంత్ర్యాన్ని పాడుచేశారు. ఆ స్వాతంత్ర్యం నా వైపు దీనాతి దీనంగా చూస్తున్నది. అందుకే కవికుమారా! నీవు మళ్ళీ సలలితంగా రామాయణం వ్రాసి ప్రచారం చెయ్ అని, ఈ భారతమాత ఇలా అన్నది...

**ఘనుడు శ్రీరామచంద్రుని కార్యమున**
**యుగయుగమ్ముల నుండి యీ యుగము వరకు**
**ప్రయాణమొనరించి నేటికి బ్రతికియున్న**
**మధుర మంజుల గాధ రామాయణమ్ము**

దారి తప్పిన మనుజుల ధర్మమార్గానికి మళ్లించే ఆ రామాయణ గాథను వ్రాయమని భారతమాత కోరింది. మల్లెమాల రాశారు. మనం ఆ దూర సందేశాన్ని సంగ్రహించి చెప్పుకొన్నాం! జై శ్రీరామ్! జైహింద్!! ★

(12వ పుట తరువాయి భాగం ...)

ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తన కుమారుడు ఒక కంపెనీలో ఉద్యోగానికి వెడుతున్న సమయంలో లాల్ బహదూర్ శాస్త్రిగారబ్బాయినని కాకుండా యల్.బి. శాస్త్రి గారబ్బాయినని చెప్పుకోమన్నాడు. ఎందుకంటే ఆ కంపెనీ యజమానికి అతడు కేంద్రమంత్రి కుమారుడని తెలిస్తే అర్హత లేకున్నా ఉద్యోగమిస్తాడు. పదోన్నతి కల్పిస్తాడు. అలాగే ప్రభుత్వం నుండి అన్యాయంగా, అక్రమ మార్గాన సహాయాన్ని కూడ అపేక్షిస్తారు. అలా తాను చేయలేనన్నాడు. ఇదివారి నిబద్ధతకు తార్కాణం. అలాగే వారి చరమ దశ సమయంలో గూడ కేవలం బ్యాంకులో వందల రూపాయల్లో మాత్రమే మిగిలిఉండటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించడమే కాక అతని నిజాయితీకి నిలువెత్తు పొంగిపోయింది భారత దేశ ప్రజానీకం.

స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతోంది. మహాత్మాగాంధీజీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపు నిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి ఆ ఉద్యమంలో తన ఉద్బోధనలతో, ప్రసంగాలతో ప్రజలను చైతన్యపరుస్తూ ఉద్యమానికి తుష్టిని పుష్టిని చేకూర్చాడు. స్వాతంత్ర్యోద్యమంలో లాల్ బహదూర్ శాస్త్రి మొత్తం ఏడు పర్యాయాలు బంధింపబడి తొమ్మిది సంవత్సరాల పాటు కారాగార జీవితాన్ననుభవించాడు. ఆ సమయంలో తన కుమార్తెకు అనారోగ్యం కలిగి తనువు చాలిస్తే అంత్యక్రియలు పూర్తిచేసి గడువుకు ముందే కారాగారానికి చేరుకున్న గుండె నిబ్బరం కలిగిన మనిషి ఆయన. కుమారునికి అస్వస్థత కలిగినపుడు కూడ ప్రభుత్వం విడుదల చేస్తే ఆరోగ్యం

చేకూరసప్పటికీ తిరిగి జైలుకు వెళ్లిన ధీశాలి. చెరసాల జీవితాన్నే చంద్రశాల జీవితంగా భావించిన ధైర్యవంతుడు. ఆ సమయంలో అనేక గ్రంథాలను చదివి అపారమైన జ్ఞానాన్ని సంపాదించాడు. రేడియంను కనిపెట్టిన ఫ్రెంచి వైజ్ఞానికురాలు మేడం క్యూరీ జీవితాన్ని హిందీ భాషలోకి అనువదించారు.

లాల్ బహదూర్ శాస్త్రి మన దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత యెన్నో పదవులను అతి సమర్థవంతంగా నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్‌లో పండిత గోవింద వల్లభ పంత్ మంత్రివర్గంలో గృహమంత్రిగా, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గృహమంత్రిగా ఉన్నప్పుడు అనేక సందర్భాలలో సమ్మెలు జరిగినప్పుడు ఎన్నడూ కాల్పులు జరిపించలేదు. లాఠీలను ఝుళిపించలేదు. గృహ మంత్రిగా ఉండికూడ గృహంలేని మంత్రి శ్రీ లాల్ బహదూర్, అందరూ ఆయనను గృహం లేని గృహ మంత్రి అంటుండేవారు. అలహాబాద్ లో ఒక చిన్న ఇంట్లో ఆయన అద్దెకుండేవాడు. మంత్రి పదవికి రాజీనామా చేసిన తరువాత ప్రభుత్వ క్వార్టరును వెంటనే ఖాళీ చేశాడు.

1962 లో చైనా భారత దేశం మీద దురాక్రమణ చేసింది. అయితే అప్పుడు జాతి యావత్తు చైనాకు వ్యతిరేకంగా ఒక్క త్రాటిమీద నిలబడింది. చైనా ముప్పును తొలగించుకోగలిగాం కాని అది ఆక్రమించిన 3200 చ.కి.మీ. భూభాగాన్ని నేటికీ సంపాదించుకోలేక పోయాము.

1964 మే 27 న జవహర్లాల్ నెహ్రూ మరణిచిన తరువాత లాల్ బహదూర్ శాస్త్రి దేశ ప్రధాన మంత్రి బాధ్యతలు చేబట్టారు. ఇరుగు పొరుగున

కాచుకక్కూర్చున్న చైనా మరియు పాకిస్థానీయులు విజృంభించారు. సరిహద్దులలో సమస్యలను సృష్టిస్తున్నారు. శ్రీ శాస్త్రిగారు ఏ మాత్రం ఆందోళన చెందలేదు. అప్పుడే అలీన దేశాల సమావేశానికి వెళ్ళారు. రష్యా, ఈజిప్టు, కెనడా, బ్రిటన్లను సందర్శించి ఆయా దేశాల వారికి భారత దేశ వైఖరి యేమిటో స్పష్టం చేసి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు. 1965 ఏప్రిల్, మే మాసాలలో పాకిస్థాన్ గుజరాత్ కచ్ రాణా పై సైన్యాన్ని మోహరించింది. లాల్ బహదూర్ ధీటుగా సమాధానం చెప్పారు. పాకిస్థాన్ తోక ముడిచింది. ఉభయ దేశాలు యుద్ధం ఆపాలని నిర్ణయం చేశాయి. ఒప్పందం కుదిరింది. అదే చరిత్రలో కచ్–రాణా ఒప్పందంగా నిలిచింది. ఆ సంతకపు నిరా ఆరకముందే పాకిస్థాన్ మళ్లీ కాశ్మీరుపై దాడిచేసింది. భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చి భారత ముస్లింలను రెచ్చగొట్టింది. శాస్త్రీజీ దెబ్బకు దెబ్బతో సమాధానం చెప్పవలసిన సమయం ఆసన్నమైందిని భావించి సైన్యాధిపతికి పూర్తి స్వేచ్ఛనిచ్చి ముందుకురికి దెబ్బతీయండి అని ఆదేశించాడు. పాకిస్థాన్ ఆగడాలను గురించి ప్రస్తావిస్తూ మనం బల ప్రయోగాన్ని బల ప్రయోగంతోనే ఎదుర్కొంటాం. అంతేగాదు మనం నాశమైనా ఫరవాలేదు భారత జాతి మరియు భారత పతాకాల సమున్నత గౌరవాన్ని నిలిపి ఉంచేందుకు చివరివరకు పోరాడుదాం అని గర్జించాడు. అదే సమయంలో చైనా భారత దేశం మీద అసత్యారోపణలు చేస్తూ భారత దేశాన్ని ఇరకాటంలో పెట్టడానికి ప్రయత్నించింది.

అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడ లాల్ బహదూర్ శాస్త్రి యేమాత్రం తొణకలేదు. బెదరలేదు. పైగా భారతదేశం మీద చైనా దాడిచేస్తే మన స్వాతంత్ర్యంకోసం చైనాతో యుద్ధం చేసేందుకు దృఢ సంకల్పంతో ఉన్నాం. మనం చైనా శక్తిని చూసి భయపడటంలేదు. అని నిర్భయంగా ఘోషించాడు.

భారత సైన్యం పాకిస్థాన్ సైన్యాన్ని తరిమి తరిమి కొడుతోంది. పాకిస్థాన్‌లోకి భారత సైన్యం దూసుకు పోతోంది అదే సమయంలో ఐక్యరాజ్య సమితి యుద్ధం విరమించమని పిలుపునిచ్చింది. రష్యా ప్రధాని కోసిగిన్ చొరవ మేరకు పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్, భారత ప్రధాని లాల్ బహదూర్ లకు తాష్కెంటులో సంప్రదింపులకు సమావేశం జరిగింది. 1966 జనవరి 10 న సంధి ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాని ఆ మరుసటి రోజే తాష్కెంటు నుండి భారత ప్రధాని మృతదేహం, విమానం నుండి భారత్ లో దిగింది. కోట్లాది మంది భారతీయులు దిగ్భ్రమచెందారు. శోక సముద్రంలో మునిగిపోయారు. విజయం సాధించి కూడ సింహాన్ని కోల్పోయామని కుమిలి పోయారు. శాస్త్రీజీ అమరుడైనాడు. జాతి, దేశ సౌభాగ్యాల కోసం ఆయనిచ్చిన జై జవాన్ –జై కిసాన్ నినాదం జాతి జీవనానికి ఉచ్ఛ్వాస నిశ్వాసలైనాయి. నీతి నిజాయితీలు మూర్తీభవించిన లాల్ బహదూర్ శాస్త్రి గారి అడుగు జాడలలో ఈ తరం రాబోయే తరాలు నడిస్తే మళ్లా భారతదేశం జగద్గురువుగా విరాజిల్లుతుంది. ★

**అవసరం లేనివారికి,**

**ఆచరించని వారికి ఉపదేశించకు**

**– విదురుడు**



**శివరాంపల్లి :–** శ్రీ సరస్వతి శిశు మందిర్, శివరాంపల్లి పాఠశాలలో బి.కె. స్కిల్ అకాడమీ సొసైటీకి చెందిన శ్రీ బి.కె. రెడ్డి గారు స్మార్ట్ స్కూలింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్టడీ స్కిల్స్ & లైఫ్ స్కిల్స్ పై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ★




కోరుట్ల :– విభాగ్ లెవల్ గణిత విజ్ఞాన మేలాలో బహుమతులు సాధించిన శ్రీ సరస్వతీ శిశుమందిర్ కోరుట్ల పాఠశాల విద్యార్థులు. ★



**కేశవనగర్ :–** రాష్ట్రపతి నిలయంలో నిర్వహించ బడిన తెలుగు భాషా సాంస్కృతిక ఉత్సవ పోటీల్లో పాల్గొన్న శ్రీ సరస్వతీ విద్యా మందిర్ కేశవనగర్ విద్యార్థులు

# శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల చిత్రమాలిక



అమరాపురం



జమ్మికుంట



లంగర్‌హౌజ్



ముధోల్



నాగర్‌కర్నూల్



నారాయణపేట



పాల్వంచ



పరిగి



ప్రశాంత్‌నగర్



నేరడిగొండ

# రక్షాబంధన్ కార్యక్రమాల చిత్రమాలిక




ఆదిలాబాద్ ఉన్నత



అహోబిలం



ఆళ్ళగడ్డ



భగత్‌సింగ్‌నగర్–కామారెడ్డి




చాగలమర్రి



దేవరకొండ

# రక్షాబంధన్ కార్యక్రమాల చిత్రమాలిక



హిందూపురం



కల్వకుర్తి



కార్వాన్



కుషాయిగూడ



కోరుట్ల



పరిగి




పాల్వంచ



సూర్యాపేట

# శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల చిత్రమాలిక



సంగారెడ్డి ఉన్నత



శంషాబాద్



సూర్యాపేట



ద్వారకానగర్–కాగజ్‌నగర్





శంకర్‌పల్లి




ఆల్విన్‌కాలనీ



దస్నాపూర్

# శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు



ప్రసన్న–4వ తరగతి–ధూల్‌పేట



పి. ఆర్యన్ –2వ తరగతి–జవహర్‌నగర్–గోదావరిఖని



దాడె అక్షయ –6వ తరగతి–నారాయణఖేడ్



మధు –5వ తరగతి–రామాలయం–నారాయణపేట



పి. రాకేష్ శర్మ –7వ తరగతి–కళ్యాణదుర్గం



యం. సాయిచరణ్–7వ తరగతి – జహీరాబాద్

జి.కె.

# లోక జ్ఞానము - 215



## సెప్టెంబర్ 2026 “స్ఫూర్తి” ఆధారంగా

✍ అయాచితుల లక్ష్మణరావు

1. భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి గా పనిచేసినది ఎవరు?
2. గణపతి నవరాత్రులు పూర్తయ్యే పర్వదినమేది?
3. ‘సుభాషిత రత్నావళి’ని తెలుగులో అందించిన కవి పేరేమి?

### ధర్మం - సంస్కృతి

4. గణములకు అధిపతి ఎవరు?
5. మహాభారతంలో చివరి పర్వమేది?
6. శ్రీకృష్ణుని పెంచిన తల్లి ఎవరు?

### గణిత - వైజ్ఞానిక అంశములు

7. భారతీయ ‘మిస్సైల్ మ్యాన్’ ఎవరు?
8. మొక్కలకు ప్రాణం ఉందని నిరూపించిన శాస్త్రవేత్త ఎవరు?
9. వృత్త వైశాల్య సూత్రం ఏది?

### సామాజిక శాస్త్రాలు

10. హిమాలయాలు భారతదేశానికి ఏ వైపున ఉన్నాయి?
11. థార్ ఎడారి ఉన్న రాష్ట్రం ఏది?
12. నీతి ఆయోగ్ (NITI-Ayog) ఎప్పుడు అమలుల్లోకి వచ్చింది?

### సమకాలీన అంశాలు

13. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
14. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి ఎవరు?
15. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్ష రద్దుచేయడానికి ఒప్పుకొన్న రాష్ట్రం ఏది?

## లోక జ్ఞానము -214 సమాధానములు

1. ఆషాఢ శుద్ధ ఏకాదశి.
2. భారతదేశం
3. శేషప్ప మహాకవి.
4. త్రేతాయుగం
5. నారదమహర్షి
6. విష్ణుమూర్తి
7. 180°
8. 15
9. $r^2$
10. ఉత్తరాన
11. రాజస్థాన్
12. 2015 - Jan-1
13. జస్టిస్ సూర్యకాంత్
14. బెంజమిన్ నెతన్యాహు
15. ఝార్ఖండ్

## 146 జతపరచుము సమాధానాలు

| | | |
|---|---|---|
| 1 | ట. | శివుడు |
| 2 | క. | అర్జునుడు |
| 3 | ప. | ఉత్తానపాదుడు |
| 4 | చ. | శ్రీరాముడు |
| 5 | త. | ధృతరాష్ట్రుడు |

## 147- జతపరచుము

| | | |
|---|---|---|
| 1. కార్తికేయుడు | ( ) | క. అర్జునుడు |
| 2. అభిమన్యుడు | ( ) | చ. శ్రీరాముడు |
| 3. ధ్రువుడు | ( ) | ట. శివుడు |
| 4. లవకుశులు | ( ) | త. ధృతరాష్ట్రుడు |
| 5. దుర్యోధనుడు | ( ) | ప. ఉత్తానపాదుడు |

**విద్యార్థులు గానీ,**
**ఆచార్యులు గానీ మీ సమాధానాలను వ్రాసి స్ఫూర్తి విభాగానికి తపాల / కొరియర్ ద్వారా పంపగలరు.**
**(లేదా)**
**sphoortissvp@gmail.com కి మెయిల్ ద్వారా పంపగలరు.**

పోషకుల పేజి

# ప్రిన్సిపాల్ హత్య ఆవేశంలో జరిగిన పొరపాటు కాదు...



✍ - లింగం సుధాకర్ రెడ్డి

**ఆ**గస్టు 11 వ తేది సా॥ 6 గంటల ప్రాంతంలో నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డిని అదే పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు, డబ్బు కోసం, ప్రిన్సిపాల్‌ను ఇంటి వద్ద హత్యచేసిన ఉదంతం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. మీడియాలో దీని గురించి రకరకాల కథనాలు వెలువడ్డాయి. ప్రిన్స్‌పాల్ ఇంట్లో చోరీ చేయాలని పథకం వేశారు. ఆమె ఇంటికి చేరుకోవడానికి ముందే నిందితులు గోడ దూకి ఇంటి లోపలికి చొరబడ్డారు. రూపారెడ్డి తాళంతీసి లోపలికి ప్రవేశించిన సమయంలో, నిందితులు వంటగదిలో దాక్కున్నారు. ఆమె ఫ్రెష్ అయి బెడ్‌రూమ్‌లోకి వెళ్లగానే వెనుక నుంచి దాడి చేసి కత్తితో ఏకంగా 27 సార్లు దారుణంగా పొడిచి చంపేశారు.

ఎస్పీ శరత్ చంద్ర పవార్ గారి ప్రెస్ మీట్ ద్వారా వెల్లడైన అధికారిక వివరాల ప్రకారం, ఇది ఆవేశంలో జరిగిన పొరపాటు కాదు. నిందితులు ఐదు రోజుల పాటు ఆ ఇంటి పరిసరాలను గమనించి, స్కూల్ ఫీజుల డబ్బు ఇంట్లో ఉంటుందనే అంచనాతో దోపిడీ లక్ష్యంగా ప్లాన్ చేశారు. 70 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పోలీసులు ముగ్గురు మైనర్ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. రూపారెడ్డి గారిపై పదునైన ఆయుధంతో 27 సార్లు దాడి చేసి, ఆమె ప్రాణాలు తీసి, రూ. 1.54 లక్షల నగదు మరియు ఐఫోన్‌తో పరారయ్యారు.

"రూపారెడ్డి గారి దారుణ హత్య కేవలం ఒక వార్త కాదు; ఇది సమాజానికి, విద్యా వ్యవస్థకు, మన ఇళ్లల్లో పెరుగుతున్న పిల్లల పెంపకానికి జరిగిన ఒక పెద్ద గాయం". అంటూ ఇందులో ఎవరి బాధ్యత ఎంత ఉందో తెలుపుతూ సైకాలజిస్ట్ విశేష్ గారు వ్రాసిన వ్యాసంలోని విషయాలను మీ ముందుంచుతున్నాను.

## 1. అసలు నేరం ఎక్కడ మొదలైంది?

సాధారణంగా ఆయుధం చేతిలోకి వచ్చినప్పుడు నేరం మొదలైందని చాలామంది భావిస్తారు. కానీ, దానికి చాలా ముందే నేరం ఆలోచనలో, మనస్తత్వంలో రూపకల్పన జరుగుతుంది. మొదట "నాకు డబ్బు కావాలి" అనే కోరిక పుట్టింది. దానికి శ్రమతో కూడిన మార్గానికి బదులు "అది ఎక్కడ దొరుకుతుంది?" అనే వికృతమైన షార్ట్‌కట్‌లు ఎంచుకున్నారు.

"స్కూల్ ఫీజుల సమయంలో ప్రిన్సిపాల్ ఇంట్లో నగదు ఉంటుంది" అనే అవకాశాన్ని చూశారు. ఐదు రోజుల పాటు ఇంటి పరిస్థితులను గమనించారు. ఆపై దోపిడీ execution జరిగింది.

సైకాలజీలో దీనిని సంస్థాగత నేర ప్రవర్తన (Instrumental Criminal Behaviour) అంటారు. అంటే ఒక ఆర్థిక లేదా భౌతిక లక్ష్యాన్ని సాధించడానికి హింసను ఒక సాధనం (Instrument) గా ఉపయోగించడం.

ఇది కేవలం కోపంతో ఆవేశంలో చేసే రియాక్టివ్ అగ్రెషన్ (Reactive Aggression) కంటే అత్యంత ప్రమాదకరమైన కోల్డ్ ప్రిడేటరీ కాగ్నిషన్ (Cold Predatory Cognition). ఇక్కడ భావోద్వేగం కంటే కూడా లాభం పొందే ఆలోచనే ప్రధాన డ్రైవింగ్ ఫోర్స్‌గా మారుతుంది.

## 2. Adolescent Brain Dynamics

టీనేజ్ వయసులో (14-18 సంవత్సరాలు) మెదడులోని ప్రీఫ్రాంటల్ కార్టెక్స్ (Prefrontal Cortex) ఇంకా పూర్తిస్థాయిలో పరిపక్వత చెందదు. ఈ భాగమే

ఆవేశాన్ని అదుపు చేయడానికి, మంచి–చెడులను విశ్లేషించడానికి, పర్యవసానాలను అంచనా వేయడానికి పనిచేస్తుంది.

టీనేజర్లకు మంచి–చెడు తెలియవని కాదు... తెలుసు. కానీ తక్షణ లాభం (Immediate Reward), రిస్క్–టేకింగ్ మైండ్‌సెట్, ఎమోషనల్ అరూజల్ ఒకేసారి పనిచేసినప్పుడు భవిష్యత్తు పరిణామాలను వారు తక్కువగా అంచనా వేస్తారు. దీనిని సైకాలజీలో కాన్సిక్వెన్స్ డిస్కౌంటింగ్ (Consequence Discounting) లేదా కాన్సిక్వెన్స్ బ్లైండ్‌నెస్ అంటారు.

"ఇప్పుడు ఈ డబ్బు దొరికితే జాలీగా ఉండవచ్చు" అనే తక్షణ ఆశ మెదడులో స్పష్టంగా కనిపిస్తుంది. కానీ "పోలీసులు పట్టుకుంటే మన జీవితం నాశనమవుతుంది, జైలుకు వెళ్లాల్సి వస్తుంది, ఒక ప్రాణం పోతుంది" అనే సుదీర్ఘ పర్యవసానాలు
ఆ క్షణంలో వారి మెదడుకు చాలా దూరంగా కనిపిస్తాయి.

70 సీసీటీవీ కెమెరాలు ఉన్నాయని, ఫోరెన్సిక్ ఆధారాలు దొరుకుతాయని ఊహించలేకపోవడానికి ఈ మానసిక బ్లైండ్‌నెస్సే ప్రధాన కారణం.

### 3. Conduct Disorder & Callous-Unemotional Traits

ఇంతటి సీరియస్ ప్లాన్డ్ క్రిమినల్ బిహేవియర్ కనిపించినప్పుడు వారి గత ప్రవర్తనా చరిత్రను (Developmental History) పరిశీలించడం ముఖ్యం. ఏ పిల్లోడూ ఒకే రోజులో హంతకుడిగా మారిపోడు. దొంగతనాలు చేయడం, పదే పదే అబద్ధాలు చెప్పడం, స్కూలు లేదా ఇంటి నిబంధనలను ఉల్లంఘించడం, బలహీనుల పట్ల క్రూరత్వం చూపడం, తప్పు చేసినా పశ్చాత్తాపం లేకపోవడం వంటి లక్షణాలు నిరంతరం ఉంటే దానిని కండక్ట్ డిజార్డర్ (Conduct Disorder) గా గుర్తిస్తారు.

కొంతమంది పిల్లల్లో క్యాలోస్–అన్‌ఎమోషనల్ ట్రైట్స్ (Callous-Unemotional Traits - CU Traits) ఉంటాయి. అంటే..

Lack of Guilt: ఎంత పెద్ద తప్పు చేస్తున్నా మనస్సాక్షిలో భయం లేదా పశ్చాత్తాపం లేకపోవడం.

Lack of Empathy: ఎదుటి వ్యక్తి బాధ లేదా భయం వారి మనసును రవ్వంతైనా కదిలించకపోవడం.

క్యాలోస్ యూజ్ ఆఫ్ అదర్స్: ఎదుటి మనిషిని ఒక ప్రాణమున్న వ్యక్తిగా కాకుండా, తమ స్వార్థానికి ఒక అడ్డంకిగా మాత్రమే చూడటం.

కండక్ట్ డిజార్డర్ ఉన్న ప్రతీ పిల్లవాడూ నేరస్తుడు కాకపోవచ్చు, కానీ తీవ్రమైన టీనేజ్ నేరం జరిగినప్పుడు వారిలోని కండక్ట్ పాథాలజీని విశ్లేషించడం క్లినికల్ ప్రొఫెషనల్స్‌కు అత్యంత ఆవశ్యకం.

### 4. Moral Disengagement & Overkill Phenomenon (27 కత్తిపోట్ల వెనుక సైకాలజీ)

ఒక మనిషి మరొక మనిషిపై దాడి చేస్తున్నప్పుడు సాధారణంగా మనలోని 'ఎంపతీ' (సానుభూతి) ఒక బ్రేక్ లా పనిచేస్తుంది. కానీ ఈ ఘటనలో మోరల్ డిస్‌ఎంగేజ్మెంట్ (Moral Disengagement) జరిగింది.

డీహ్యూమనైజేషన్: బాధితురాలిని తమకు విద్య నేర్పిన ప్రిన్సిపల్‌గా చూడటం మానేసి, తమ డబ్బు ఆశకు "అడ్డంగా ఉన్న ఒక అడ్డంకి"గా మాత్రమే చూశారు.

పానిక్ & ఓవర్‌కిల్: ఇంట్లో డబ్బులు దొంగిలించే సమయంలో ఆమె ప్రతిఘటించడంతో... దొరికిపోతామనే భయం (Panic) వారిలో ఒక్కసారిగా పెరిగింది.

క్రిమినాలజీలో "27 కత్తిపోట్లు" అనేది తీవ్రమైన ఆందోళన, పానిక్ & అన్‌కంట్రోల్డ్ ఫ్యూరీ కలయిక వల్ల జరిగే 'ఓవర్‌కిల్'ను సూచిస్తుంది. "పాయింట్ ఆఫ్ నో రిటర్న్'' దాటిపోయామని భావించి, ఆమె స్పందించకుండా ఉండేంత వరకు అంధకారమైన ఆవేశంతో దాడి చేస్తూనే ఉన్నారు.

### * Peer Reinforcement & Diffusion of Responsibility

టీనేజ్ వయసులో స్నేహితుల ప్రభావం చాలా ఎక్కువ. ఒక పిల్లాడు ఒంటరిగా ఉన్నప్పుడు "ఇది తప్పు,

పట్టుబడితే ఏమవుతుంది" అనే భయంతో ఆగిపోవచ్చు. కానీ ముగ్గురు కలిసి ఒకే ఆలోచనను పంచుకున్నప్పుడు పియర్ రియిన్ఫోర్స్‌మెంట్ (Peer Reinforcement) జరుగుతుంది. ఒకరి సందేహాన్ని మరొకరు తొలగిస్తూ, రెస్పాన్సిబిలిటీని పంచుకుంటారు (Diffusion of Responsibility).

"నేను ఒక్కడినే కాదు, మనమంతా కలిసి చేస్తున్నాం" అనే భావన వ్యక్తిగత భయాన్ని, మనస్సాక్షి హెచ్చరికలను నొక్కేసి, క్రూరత్వాన్ని రెట్టింపు చేస్తుంది.

*** Lack of Delayed Gratification**

టీనేజర్లకు కోరికలు ఉండటం సహజం. కానీ ఆరోగ్యకరమైన ఎదుగుదలలో డిలేడ్ గ్రాటిఫికేషన్ (Delayed Gratification) అనే ఓర్పు, స్వయం నియంత్రణ (Self-Control) ఉంటాయి.

గంజాయి వంటి సబ్‌స్టెన్స్ యూజ్ (Substance Use) ఉన్నప్పుడు లేదా విలాసాల పట్ల అతిగా ఆకర్షితులైనప్పుడు డబ్బు అవసరం పెరిగి, ఓర్పు నశిస్తుంది. "నాకు కావాలి కాబట్టి ఎలాగైనా తెచ్చుకోవాలి" అనే వికృతమైన షార్ట్‌కట్ ఆలోచనే నేరానికి పునాది వేస్తుంది.

**5. తల్లిదండ్రులు గమనించాల్సిన 8 క్లినికల్ రెడ్ ఫ్లాగ్స్ (Red Flags)**

ఏ పిల్లోడూ ఒకే రోజులో నేరస్థుడిగా మారడు. అతని ప్రవర్తనలో ముందే కనిపించే ఈ 8 లక్షణాలను ప్రతీ తల్లిదండ్రీ గమనించాలి.

1. Repeated Stealing: ఇంట్లో లేదా బయట డబ్బులు దొంగిలించడం, దాన్ని సమర్థించుకోవడం.

2. Persistent Lying: తన తప్పులను కవర్ చేయడానికి పదే పదే దగా చేయడం.

3. Repeated Aggression: చిన్న విషయాలకు కొట్టడం, వస్తువులు పగలగొట్టడం, బెదిరించడం.

4. Serious Rule Violations: ఇంటి, స్కూలు నిబంధనలను కావాలనే ధిక్కరించడం.

5. Cruelty: జంతువులు లేదా బలహీనుల బాధ పట్ల అసాధారణమైన అలక్ష్యం, వికృతానందం.

6. Revenge Thinking: "వాళ్ల సంగతి చూస్తాను, ఒక రోజు చూపిస్తాను" అని ప్రతీకార భాష వాడటం.

7. Substance Use: గంజాయి, ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడటం.

8. Lack of Remorse: తీవ్రమైన తప్పు చేసినా పశ్చాత్తాపం లేకపోవడం, ఇతరులను నిందించడం.

*** Preventive Action Plan for Parents**

1. పిల్లలు తప్పు చేసినప్పుడు తల్లిదండ్రులు రెండు విపరీత ధోరణులను ప్రదర్శిస్తుంటారు: "పిల్లాడు కదా, వదిలేయండి" అని నిర్లక్ష్యం చేయడం, లేదా "నన్ను అడిగితే కొట్టి చంపేస్తాను" అని తీవ్రమైన కోపం ప్రదర్శించడం. ఈ రెండూ సరైన మార్గాలు కావు!

కావాల్సింది... ఆప్యాయత + హద్దులు + పర్యవేక్షణ + బాధ్యత (Warmth + Boundaries + Monitoring + Accountability)

మనీ మానిటరింగ్: పిల్లాడికి అకస్మాత్తుగా డబ్బు ఎందుకు అవసరమవుతోంది? ఎక్కడ ఖర్చు చేస్తున్నాడు? ఎవరితో ఖర్చు చేస్తున్నాడు? గమనించండి.

2. ఫ్రెండ్ మానిటరింగ్: స్నేహితుల గురించి తెలుసుకోండి. అది వేధింపు (Surveillance) కాకూడదు... బాధ్యతాయుతమైన ఆక్టివ్ పేరెంటింగ్ అవ్వాలి.

3. సబ్‌స్టెన్స్ యూజ్‌ను సీరియస్‌గా తీసుకోండి: గంజాయి లేదా మత్తు పదార్థాల అలవాటు కనిపిస్తే "పరువు పోతుంది" అని దాచకండి... వెంటనే ప్రొఫెషనల్ హెల్ప్ తీసుకోండి.

4. రివెంజ్ లాంగ్వేజ్‌ను వదిలేయకండి: "వాళ్ల సంగతి చూస్తాను" అని పదే పదే అంటే అది కేవలం కోపం అనుకోకండి. అసలు ఏం జరిగింది? ఎవరిపై కోపం? అని ప్రశాంతంగా మాట్లాడి తెలుసుకోండి.

*** Message for Teachers & Schools**

1. ఉపాధ్యాయుడి పని కేవలం సిలబస్ పూర్తి చేయడం మాత్రమే కాదు. విద్యార్థి ప్రవర్తనలో హఠాత్తుగా

మార్పులు వస్తే గమనించాలి.

2. డాక్యుమెంట్ బిహేవియర్: విద్యార్థిలో అగ్రెషన్, దొంగతనాలు, లేదా వ్యసనాలు కనిపించినప్పుడు “ఈ పిల్లాడు చెడ్డవాడు” అని ముద్ర వేయకండి. ప్రవర్తనను డాక్యుమెంట్ చేసి, తల్లిదండ్రులతో మాట్లాడండి.

3. హ్యూమిలియేషన్ వద్దు: పిల్లాడిని అందరి ముందూ అవమానించడం (Public Humiliation) వల్ల అతనిలో మార్పు రాదు; లోపల ప్రతీకారం పెరుగుతుంది. డిసిప్లిన్ అనేది ప్రైవేట్‌గా, ఫెయిర్‌గా, స్ట్రిక్ట్‌గా ఉండాలి.

4. స్కూల్ కౌన్సెలింగ్ సిస్టమ్: ప్రతి పాఠశాలలోను కేవలం మార్కుల కోసం మాత్రమే కాకుండా... ప్రవర్తనా వైకల్యాలు, పియర్ ప్రెజర్, అగ్రెషన్ కంట్రోల్ కోసం క్లినికల్ కౌన్సెలర్లు అందుబాటులో ఉండాలి.

*** సమాజానికి సందేశం !**

రూపారెడ్డి గారి కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. చట్టం తన పని తాను చేస్తుంది, నిందితులకు శిక్ష పడుతుంది. కానీ ఒక సమాజంగా మనం గ్రహించాల్సింది ఒక్కటే... నేరం కత్తి చేతిలోకి వచ్చినప్పుడు మొదలవ్వదు దాని కంటే చాలా ముందే... ఒక చిన్న దొంగతనంలో మొదలవుతుంది... ఒక అబద్ధంతో మొదలవుతుంది... ఒక వ్యసనంతో మొదలవుతుంది... ఒక వికృతమైన ప్రతీకార ఆలోచనతో మొదలవుతుంది.

పిల్లలను కేవలం సక్సెస్ ఫుల్ పర్సన్స్‌గా తయారు చేయడం మన బాధ్యత కాదు... వారిని బాధ్యతాయుతమైన మంచి మనుషులుగా (Responsible Human Beings) తీర్చిదిద్దడం మనందరి ప్రాథమిక కర్తవ్యం!

వారికి చదువు ఇవ్వండి, కెరీర్ ఇవ్వండి... కానీ వాటికంటే **ఎంపతీ**(సానుభూతి) నేర్పండి,

సెల్ఫ్–కంట్రోల్ అలవాటు చేయండి,

నైతిక విచక్షణ (Moral Reasoning) పెంచండి,

తప్పు చేసినప్పుడు బాధ్యత తీసుకునే క్యారెక్టర్ ఇవ్వండి.

పిల్లల ప్రవర్తనను మాత్రమే చూడకండి... ఆ ప్రవర్తన వెనుక రూపుదిద్దుకుంటున్న వారి ఆలోచనా విధానాన్ని గమనించండి. జాగ్రత్తలు తీసుకోండి. ★

(8వ పుట తరువాయి భాగం ...)

9. పొడుపుకథ:

నేను చెట్లు ఎక్కగలను మరియు ఊయలలా కొమ్మలపై ఊగుతాను.

సూచన: నాకు అరటిపండ్లు చాలా ఇష్టం.

జవాబు: కోతి

10. పొడుపుకథ:

నాకు గట్టి పెంకు ఉంటుంది మరియు నేను చాలా నెమ్మదిగా నడుస్తాను.

సూచన: నా ఇంటిని నా వీపుపై మోసుకెళ్తాను.

జవాబు: తాబేలు

**ఆహార పొడుపుకథలు**

11. పొడుపుకథ:

నేను పసుపు రంగులో ఉంటాను. కోతులకు నేను చాలా ఇష్టం.

సూచన: నేను గుత్తులుగా పెరుగుతాను.

జవాబు: అరటిపండు

12. పొడుపుకథ:

నేను గుండ్రంగా ఉంటాను. నా మీద జున్ను మరియు రుచికరమైన పదార్థాలు ఉంటాయి.

సూచన: పిల్లలు నన్ను తినడానికి చాలా ఇష్టపడతారు.

జవాబు: పిజ్జా

**ఆహార పొడుపుకథలు**

13. పొడుపుకథ:

నేను చల్లగా, తియ్యగా ఉంటాను మరియు త్వరగా కరిగిపోతాను.

సూచన: నేను అనేక రుచులలో దొరుకుతాను.

జవాబు: ఐస్‌క్రీమ్

14. పొడుపుకథ:

నేను కరకరలాడుతూ నారింజ రంగులో ఉంటాను.

సూచన: కుందేళ్లకు నేను చాలా ఇష్టం.

జవాబు: క్యారెట్ ★

# ఆత్మనిర్భర భారత్ - 3 INS "మహేంద్రగిరి" యుద్ధనౌక



- - కార్తవీర్యార్జున

**ఆత్మ నిర్భర భారత్ (మేకిన్ ఇండియా) వైపు మన దేశం వేగంగా అడుగులు వేస్తోంది. వివిధ రంగాలలో ఇప్పటికే మన దేశం తయారు చేసిన వివిధ రకాలైన వస్తువులు వినియోగంలోకి వచ్చేస్తున్నాయి. దీని ద్వారా ఇతర దేశాల నుంచి దిగుమతులు కూడా తగ్గుతున్నాయి. రక్షణ రంగంలో ఈ వృద్ధి ఎక్కువగా వుంది. దీంతో మన దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం అవుతోంది. దీంతో మన ప్రజల ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మన దేశం ఎంత బలంగా వుందో సత్తా చాటినట్లు కూడా కనిపిస్తోంది.**

**ఇప్పటికే మన భారత్ స్వదేశీ టెక్నాలజీతో కొన్నింటిని ఆయా రంగాలలో తయారు చేసింది. అవి విజయవంతం అయ్యాయి కూడా. మన భారత్ శక్తి సామర్థ్యాలు మనం కూడా తెలుసుకోవాలి, పది మందికి చెప్పాలి. అందుకే "ఆత్మ నిర్భర భారత్" పేరుతో వాటి గురించి వివరంగా విద్యార్థుల కోసం "స్ఫూర్తి పత్రిక" అందిస్తోంది.**

**భా**రత రక్షణ రంగంలో మరో మైలురాయి నమోదైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక స్టీల్త్ ఫ్రిగేట్ (యుద్ధనౌక) 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' (**INS Mahendragiri**) భారత నౌకాదళంలోకి అధికారికంగా చేరింది. విశాఖపట్నం కేంద్రంగా జరిగిన కార్యక్రమంలో భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ యుద్ధ నౌకను కమిషన్ చేసి, జాతికి అంకితం చేశారు.

ఈ యుద్ధనౌక భారత నావికాదళానికి చెందిన ప్రాజెక్ట్ **17A (Project 17A)** శ్రేణిలో భాగంగా తయారుచేశారు. శత్రువుల రాడార్ల కంటికి సులభంగా చిక్కని అధునాతన 'స్టీల్త్' సాంకేతికత, అత్యాధునిక ఆయుధ సంపత్తి, సెన్సార్లు మరియు ప్లాట్ఫారమ్ మేనేజ్మెంట్ సిస్టమ్స్ ఈ నౌక సొంతం. హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు భారత తీరప్రాంత భద్రతను మరింత పటిష్ఠం చేయడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో, భారతీయ నౌకా నిర్మాణ రంగ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిన ఈ ప్రాజెక్ట్, రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయంసమృద్ధి) సాధన దిశగా దేశం వేసిన ఒక బలమైన అడుగు. ఈ అత్యాధునిక యుద్ధనౌక చేరికతో అటు తూర్పు నౌకాదళ కమాండ్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సముద్ర తీర రక్షణలో భారత నౌకాదళ వ్యూహాత్మక శక్తి మరింత బలోపేతం కానుంది. అలాగే ఈ యుద్ధ నౌక 6,670 టన్నుల పూర్తి బరువును మోసే సామర్థ్యంతో వుంటుంది. గరిష్టంగా 28 నాట్స్ (సుమారు 52 కి.మీ./గంట) వేగంతో ప్రయాణిస్తుంది.

ఈ రోజు నావికాదళంలో చేరిన ఐఎన్ఎస్ మహేంద్రగిరి దాదాపు 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో, మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (**MDL**) ద్వారా నిర్మించబడింది. ఇది శత్రువుల రాడార్లకు దొరకకుండా బ్రహ్మోస్ క్షిపణులు, అధునాతన రాకెట్ లాంచర్లతో దాడి చేయగలదు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారతదేశ ఆర్థిక ప్రయోజనాలను మరియు సముద్ర భద్రతను కాపాడటంలో ఈ యుద్ధనౌక కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ యుద్ధ నౌకకు తూర్పు కనుమల్లోని మహేంద్ర గిరి పర్వత శ్రేణి పేరు పెట్టారు. ఈ పేరు బలం, ధైర్యం, పట్టుదల, అచంచల సంకల్పానికి ప్రతీకగా పేర్కొంటారు. "మహేంద్ర గిరి" పేరును పొందిన భారత నౌకాదళంలోని తొలి యుద్ధనౌక ఇదే. ఇది భారత సముద్ర వారసత్వానికి కొత్త అధ్యాయాన్ని జోడించడంతో పాటు దేశ స్వదేశీ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ★

# హల్దీఘాటి యుద్ధ విజయం

**ఉ**జ్బెకిస్థాన్‌కు చెందిన బాబర్ వంశజుడైన అక్బర్ దేశంలోని అనేక హిందూ రాజులపై విజయాన్ని సాధించి, తన అధికారాన్ని ప్రతిష్టించిన తర్వాత, మేవాడ్ రాజ్యంపై అతడి కన్ను పడింది. అందుకే, 18 జూన్, 1576న మాన్ సింగ్ నేతృత్వంలో అక్బర్ తన సామ్రాజ్యవాద సేనలను రాణా ప్రతాప్ పైకి పంపాడు. వారు హల్దీఘాటీ పై దాడి చేసి, ఘోర పరాజయాన్ని పొందారు.



## ఘోరంగా ఓడిన అక్బర్ సేనలు

యుద్ధానంతరం అక్బర్ సేనలు గోగుందా కోటలో ఆశ్రయం తీసుకోవలసి వచ్చింది. సామ్రాజ్య వాద సేనలు ఎంతగా భయపడిపోయారంటే, ఆకలి తీర్చుకోవడానికి గుర్రాన్ని నడిపే సైనికుడు మరణించడంతో, నడిపేవారు లేక ఉన్న గుర్రాలను తిన్నారట. అక్బర్‌ను వెన్నంటి ఉండే ఈ సేనలకు, గోగుందా కోట నుంచి బయటకు వెళ్ళి తమ అన్నపానాలకు ఏర్పాటు చేసుకునే సాహసం కూడా లేకపోయింది. తమపై ప్రతాపుడు గెరిల్లా దాడి చేస్తాడేమోనన్న అనుమానంతో కోటకు నాలుగు వైపులా కందకాలు తవ్వారు. భయం కారణంగానే యుద్ధమైన తర్వాత ఆ సేనలు నాలుగు మాసాల పాటు ఆ కోటలో బందీలుగా ఉన్నారు. హల్దీఘాటీ యుద్ధ పరాజయం అక్బర్ ను తీవ్ర ఆగ్రహానికి లోనుచేసింది. అందుకే, తన ప్రధాన సేనాధ్యక్షులైన మాన్ సింగ్, అతడి సహచరుడు అసఫ్ ఖాన్‌లను బందీలను చేసి, ఆరు నెలల పాటు దర్బారుకు రావడానికి వీలులేకుండా ఖైదు చేశాడు.

తొలి నుంచి చివరి వరకూ భయంతో వణికిన మొగల్ సేనలు

హల్దీఘాటీ యుద్ధం మొదటి నుంచి చివరి వరకూ మొగల్ సేనలు భయం నీడలోనే జీవించాయి. రాణాప్రతాప్ సేనల కంటే నాలుగు రెట్లు ఎక్కువవున్నప్పటికీ, మొగల్ సేనలు వారి ముందు నిలవలేక భయపడి పారిపోయాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచే ముందు వరుసలోని సేనలకు నాయకత్వం వహించిన సేనాపతి హకీం ఖాన్ సూరి మొగల్ సేనలపై విరుచుకపడి వెంటాడడంతో వారు మొగల్ రాజ్య శివార్లకు, టెర్రకోటకు ప్రసిద్ధమైన మోలేలా గ్రామం వరకు పారిపోయారు.

అప్పుడు మొగల్ సైన్యం వెనుదిరగకుండా ఆపడానికి, సైన్యం చివరన ఉన్న సేనాపతి మహత్తర్ ఖాన్, మొఘల్ చక్రవర్తి అక్బర్ స్వయంగా ఒక భారీ సైన్యంతో యుద్ధభూమికి వచ్చాడనే పుకారును వ్యాపింపజేశాడు. అప్పుడు పారిపోతున్న మొగల్ సేనలకు కొంత ధైర్యం తిరిగి వచ్చి, పరుగులు ఆపారు. కేవలం మాన్‌సింగ్ మాత్రమే కాదు, ఆ సేనలలో అక్బర్‌కు చెందిన అనేక మంది సేనాపతులు ఉన్నారు. ఎందుకంటే, అక్బర్‌కు మాన్‌సింగ్ మీద పూర్తి విశ్వాసం కూడా లేదు.

## అక్బర్ సేనాపతి మాన్‌సింగ్‌కు అవమానం

యుద్ధం మధ్యలో దృశ్యం ఎలా తయారైందంటే, అనేకమంది సేనా నాయకులు కలిగిన ఆ విశాలమైన మొగల్ సేనల మధ్యలోకి రాణాప్రతాప్ తన గుర్రమైన చేతక్‌పై ఒంటరిగా ప్రవేశించాడు. అప్పుడు చేతక్ ఆ సేనలకు నేతృత్వం వహిస్తున్న మాన్‌సింగ్ కూర్చున్న ఏనుగు కుంభస్థలంపై తన

(తరువాయి భాగం 30వ పుటలో...)

# ఉక్కుమనిషి సర్దార్ పటేల్



సర్దార్ వల్లభాయ్ పటేల్
జయంతి. అక్టోబర్, 31

- అయాచితుల లక్ష్మణరావు

**లా**యరుగా వేలాది రూపాయలు ఆర్జించే భారతదేశపు ఉక్కుమనిషి, సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ దేశ స్వాతంత్ర్య పోరాటం కొరకు తన ప్రాక్టీసును వదులుకున్నాడు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని మట్టి గరిపించాడు. స్వతంత్ర భారత ఉపప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశాడు. స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసి "సమైక్యతా సౌధనిర్మాత" అయినాడు.



గుజరాత్‌లో ఝువేర్‌భాయి పటేల్, లాడ్ భాయి దంపతులకు 1875 అక్టోబరు 31న వల్లభాయిపటేల్ జన్మించారు. వారికి న్యాయ శాస్త్రం పట్ల మక్కువ ఎక్కువగా ఉండేది. కాని పేదరికంతో ఇంగ్లాండ్ వెళ్ళలేక, భారతదేశంలోని ఏ కళాశాలలోనూ చేరలేక ప్రైవేటుగా చదివి న్యాయశాస్త్ర పట్టభద్రుడైనాడు. లాయరుగా వృత్తి కొనసాగించి అనతి కాలంలోనే అనేక మంది క్లయింట్లచే ఆకర్షితుడయ్యాడు.

ఒకసారి కోర్టులో వాదనలు కొనసాగుచుండగా వారికి టెలిగ్రాం వచ్చింది. దానిని చదువుకొని మడత పెట్టి, జేబులో పెట్టుకొని, తన వాదన కొనసాగించాడు. ఆ తరువాత అందరికీ తెలిసింది.. "ఆ టెలిగ్రాంలో వల్లభాయ్ పటేల్ భార్య చనిపోయిందనే వార్త" ఉందని. తన భార్య చనిపోయిందని తెలిసినా వాదనలు కొనసాగించిన ఆయన కర్తవ్యనిష్ఠ గుండె నిబ్బరం అందరినీ ఆశ్చర్యచకితులను చేశాయి. జంకులేని వాడైనందుననే ఆయన్ని అందరూ "ఉక్కు మనిషి" అన్నారు.

డబ్బు సమకూరిన తర్వాత ఇంగ్లాండు వెళ్లి "బారిస్టర్ ఎట్ లా" పరీక్ష ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లాండులో ఉన్నప్పుడు 11 మైళ్ళ దూరములో ఉన్న గ్రంథాలయానికి ప్రతి రోజూ నడిచి వెళ్లేవాడు. గాంధీజీతో సాన్నిహిత్యం ఎక్కువై క్రమంగా జీవితాన్ని దేశసేవకై అంకితం చేశాడు. ఆయన సంస్కారమునే అంది పుచ్చుకున్న ఆయన కూతురు మణిబెన్ తండ్రికి సేవలు చేసేది. ఆయనకు ఆంతరంగిక కార్యదర్శిగా పనిచేస్తూ ఆయన సపర్యలు చేసేది మణిబెన్.

గుజరాత్‌లో భారీ వర్షాలకు రైతులు నష్టపోయినా ఆంగ్ల ప్రభుత్వం రెవెన్యూ పన్ను... చెల్లించమని ఒత్తిడి తెస్తే, పోరాడి విజయం సాధించాడు వల్లబాయ్. బార్డోలీ సత్యాగ్రహానికి నాయకత్వం వహించి తాను భారతీయ వేషధారణకు అలవాటు పడ్డాడు. అనంతరం ప్రజా ఉద్యమాలు విజయం సాధించడంతో వారిని "సర్దార్" అనే పేరుతో పిలువసాగారు భారతీయులు.

1930లో బ్రిటిష్ ప్రభుత్వం పటేల్‌ను నిర్బంధించి జైలుకు పంపింది. "స్వరాజ్యం మన లక్ష్యం. దీనిలో ఏ మార్పు లేద"ని స్పష్టంగా ప్రకటించడంతో ప్రభుత్వానికి కోపం పెరిగి పోయింది. దానితో మళ్లీ 1934 వరకు జైల్లోనే ఉండవలసి వచ్చింది. జైలులో ఉన్న కాలంలో భగవద్గీత, రామాయణం అధ్యయనం చేశారు.

1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పటేల్ ఉపప్రధానిగా ఉంటూ దేశీయాంగ వ్యవహారాలు, సమాచార ప్రసారశాఖ స్వదేశీ సంస్థానాల మంత్రిత్వ శాఖలను తన అధీనంలో ఉంచుకొన్నారు. స్వదేశీ సంస్థానాల రాజులకు తమ సంస్థానాలను భారత్‌లో కలపడానికిగాని, పాకిస్తాన్‌లో

కలపడానికి గాని లేదా స్వతంత్రంగా ఉండడానికి గాని ఆంగ్లేయులు అనుమతించడంతో రాబోయే ప్రమాదాలను పసిగట్టిన పటేల్ సంస్థానాలన్నింటినీ భారత్‌లో సమైక్య పరచాలని పట్టుబట్టి ప్రయత్నించాడు. దేశభక్తి గల సంస్థానాధీశులు పటేల్ చేసిన సమైక్య వాద సూచననుసరించి భారత యూనియన్‌లో కలిసి పోయారు.

జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాధీశులు మాత్రం పాకిస్థాన్‌లో కలవడానికి రహస్యంగా కుట్రలు ప్రారంభించారు. జునాగఢ్ సంస్థాన పౌరులు తమ పాలకుడి మీద తిరుగుబాటు చేయడంతో నవాబు పాకిస్థాన్‌కు పారిపోయాడు. 1947 నవంబరు 12న పటేల్ జునాగఢ్ లో ప్రకటన చేస్తూ హైదరాబాద్ నిజాం వివేక వంతంగా ప్రవర్తించకపోతే ఆయనకు కూడా జునాగఢ్ నవాబుకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించాడు.

కాని నిజాం నవాబు గుణ పాఠం నేర్చుకోలేదు. దానితో 1948లో "పోలీసుచర్య" తీసుకోవడంతో నైజాం నవాబు దాసోహమన్నాడు. హైదరాబాద్ భారత్‌లో విలీనమైంది. కాశ్మీర్ సమస్య విదేశీవ్యవహారాల శాఖ ఆధీనంలో ఉండడంతో ఆ విషయంలో పటేల్ ఏమీ చేయలేకపోయాడు.

దేశ సంస్కృతికి నిలయమై, ఆధ్యాత్మిక కేంద్రమైన సోమనాథ మందిరము పునరుద్ధరణ చేసి, విదేశీయుల దాడికి శిథిలమైన ఆలయాన్ని పటేల్ పునరుద్ధరింప చేశాడు. భారతీయ విద్యాభవన్ స్థాపించడం వెనుక గల వారి కృషి ప్రశంసనీయమైనది.

నవ భారత రూప శిల్పిగా, బార్డోలి సేనాధిపతిగా, గుజరాత్ సింహంగా, భారతదేశపు ఉక్కు మనిషిగా భారత సమైక్యతా సౌధ మహాశిల్పిగా ఖ్యాతి నొందిన వల్లభభాయ్ పటేల్ 1950 డిసెంబరు 15న కాలధర్మం చెందారు. ★

(8వ పుట తరువాయి భాగం ...)

పాదాలను విసిరింది.

అదే సమయంలో రాజా ప్రతాప్ ఈటెతో మాన్‌సింగ్‌పై తీవ్ర దాడి చేశాడు. ఆ ఈటెల దాడి నుంచి తప్పించుకునేందుకు ఏనుగుపై కూర్చున్న మాన్‌సింగ్ మావటివాడి వెనుక దాక్కున్నాడు. తన దాడిలో మావటివాడితో పాటు మాన్‌సింగ్ కూడా మరణించా డనుకున్న రాణా ప్రతాపుడు తన లక్ష్యం పూర్తి అయిందనుకుని గాయపడిన చేతక్‌ను తీసుకుని యుద్ధభూమి నుంచి బయటకు వచ్చాడు. ఈ యుద్ధంలో ప్రతాపుడు అక్బర్ సేనాపతిల్లో ఒకడైన బహలోల్ ఖాన్‌ను అతడి గుర్రంతో సహా రెండుగా చీల్చేశాడు. యుద్ధమైన తర్వాత మాన్‌సింగ్ తిరిగి అక్బర్ వద్ద వెడుతుండగా, మార్గంలో ప్రజలు అతడిని ఓడిపోయిన ఒక సేనాపతిని చూసినట్లే చూశారు.

**సేనల ఓటమి, దివేర్‌లో అక్బర్ సంపూర్ణ పరాజయం**

హల్దీఘాటీ యుద్ధంలో మొగలుల వైఫల్యం పట్ల అక్బర్ ఆందోళన చెంది, 1582వరకు సేనాపతులను మార్చి మార్చి మేవాడ్‌పై అనేక విఫల దాడులు చేశాడు. లక్షమంది సైన్యంతో వచ్చి, స్వయంగా అక్కడ ఉన్నాడు. హల్దీఘాటీ యుద్ధం తర్వాత ఉదయపూర్ పేరును ముహమ్మదాబాద్‌గా మార్చేందుకు అక్టోబర్ 1576లో విఫలయత్నాలలో భాగంగా ఆ పేరుతో వెండి, బంగారు నాణేలను ముద్రించి జారీచేశాడు. అంతిమంగా, 1583లో దివేర్ యుద్ధానంతరం మొగల్ సేనలు ఘోరంగా ఓడి పారిపోయాయి. ఈ యుద్ధంలోనే మొగల్ సేనాపతి చుట్టూ ఈటెలు, బల్లేలు వేసి అమర్‌సింగ్ బంధించాడు. దివేర్ యుద్ధానంతరం 36 మొగల్ థాణాల నుంచి మొగల్ సేనలను తరిమికొట్టారు. దివేర్‌లో పరాజయంనంతరం ప్రతాపుడు జీవించి ఉండగా, మేవాడ్‌ను ఆక్రమించే సాహసం ఎప్పుడూ చేయలేదు. ★

**అహంకార రహితమైన ఆత్మార్పణ భావం కారణంగా కార్యకర్తలో ఒక ప్రచండ మనోబలం ఉత్పన్నమవుతుంది**

**– దత్తోపంత్ ఠేంగ్డీ జీ**

# పూర్వ వైభవాన్ని సంతరించుకున్న నిర్మల్ బాగులవాడ శిశుమందిర్

**(పూర్వ విద్యార్థుల కృషి)**



- సి. రాజారెడ్డి

పూర్వవైభవాన్ని సంతరించుకున్న బాగులవాడ, నిర్మల్ శిశుమందిర్ పాఠశాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1967 లో, శ్రీ శఠగోపం లక్ష్మీ నరసింహాచార్యుల వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన తొట్టతొలి పాఠశాల శ్రీ సరస్వతీ శిశుమందిర్ బాగులవాడ, నిర్మల్ పాఠశాల.

గతసంవత్సరం మొదటిసారి ఆ పాఠశాలను దర్శించినప్పుడు.. ఆనాడు మనసులో కలిగిన ఆవేదన.. నేటి పునఃదర్శనంతో పటాపంచలైపోయింది. అంతే కాకుండా అమితమైన ఆనందాన్ని కలిగించింది. ఎందరో విద్యార్థులను ఉత్తమ వ్యక్తిత్వంతో విద్యాధికులను చేసి సమాజానికి అందించిన ఘనత కలిగిన అలనాటి గొప్ప పాఠశాల శిథిలావస్థకు చేరువలో నిర్వీర్యంగా పడి ఉన్న స్థితి నుండి..



నేడు అత్యంత అధునాతనంగా నవీకరించబడి, సర్వ సౌకర్యాలు సదుపాయాలతో ప్రారంభమవడం ఎంతో ఆనందాన్ని కలిగించింది.

పాఠశాల రూపురేఖలు మారడంతోనే ఆగిపోలేదు, ప్రారంభమైన మొట్టమొదటి సంవత్సరంలోనే నేటికి రెండువందల ఎనభై పైబడిన సంఖ్యలో విద్యార్థులు ప్రవేశములు తీసుకోవడం మరింత సంతోషాన్ని కలిగించిన విషయం.

ఈ పూర్వ వైభవానికి కారణం, స్థిరమైన దృఢసంకల్పంతో ముందుకు సాగిన ఆ పాఠశాల పూర్వవిద్యార్థుల నిరంతర ప్రయత్నం. పెద్దల మార్గదర్శనం. ఆ పాఠశాల పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను, అలనాటి వైభవస్థితికి తీసుకురావాలనే మనోసంకల్పం, సమయసమర్పణ, సమిష్టికార్యాచరణ, విద్యాపీఠం పెద్దలమార్గదర్శనంలో యావత్ స్థానిక సమాజాన్ని కదిలించి, సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా నవీకరించి ఆధునీకరించబడింది.

జరిగిన అభివృద్ధి మరియు పాఠశాలలో ఏర్పాటు చేసిన వసతులు మరియు నేటి సుందరీకరణ స్థితి, ఆ పాఠశాలలో నేడు స్వచ్ఛందంగా అడ్మిషన్లు తీసుకునేలా అక్కడి సమాజాన్ని ప్రోత్సహించింది. సమాజంలో ఇన్ని పాఠశాలలు ఉన్న ఈ తరుణంలో శిశు మందిర్ పాఠశాలలు అవసరమా అనే మాటకు ధీటైన సమాధానంగా బాగులవాడ శిశుమందిర్ పాఠశాల నిలబడింది.

పునః ప్రారంభమైన మొదటి సంవత్సరమే ఆ పాఠశాలలో జరుగుతున్న అడ్మిషన్లు అందుకు నిదర్శనం. బాగులవాడ శిశుమందిరాన్ని తిరిగి సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా, నవీకరించి అందించిన పూర్వవిద్యార్థులు స్థానికుల నుండి ప్రశంసలు అందుకోవడం వారిలో మరింత ఉత్సాహానికి కారకమైనది. సమాజం శిశుమందిరాలను కోరుకుంటున్నది.. సమాజం అందుకు సహకరించడానికీ సిద్ధంగా ఉంది, మనం ఆ కార్యానికి పూనుకోవడమే ఆలస్యం అనే పెద్దల మాటకు నిలువెత్తు సాక్ష్యం బాగులవాడ పాఠశాల.

సంవత్సర కాలంగా పూర్వవిద్యార్థులు ఒక జట్టుగా ఏర్పడి తమ పాఠశాలను పునఃప్రారంభం చేసి నిర్మల్ పట్టణ ప్రజలకు అందించాలనే సంకల్పం చేసుకున్న రోజు నుండి నిరంతరాయంగా సమావేశాలు నిర్వహించుకుంటూ

సమాలోచనలు చేసుకుంటూ ముందుకు నడిచిన వారి కార్యపద్ధతి ప్రశంసనీయం.

పాఠశాల అభివృద్ధి బృందంగా ఏర్పడిన పూర్వవిద్యార్థులు, కామారెడ్డి శిశుమందిర్, నాదర్గుల్ విద్యాభారతి విజ్ఞానకేంద్రం (VBVK) మరియు శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్ (SVIS) తదితర పాఠశాలలను సందర్శించి నమూనాలుగా తీసుకున్న విషయాలను బాగులవాడలో నిర్మింపజేస్తూ శ్రమించిన తీరు అభినందనీయం.

ఇక ఆర్థిక సహకారానికి సంబంధించి పూర్తిగా పూర్వవిద్యార్థులే పూనుకుని, అభివృద్ధికి కావలసిన మొత్తాన్ని తమవంతు బాధ్యతగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సమిష్టి కార్యంలో భాగస్తులవడం తమ భాగ్యంగా భావించి సహకరించడం విశేషమైనదిగా అభినందించవలసిన విషయం.

ఎనిమిది సంవత్సరాలకు పైబడి ఆగిపోయిన పాఠశాలను అత్యంత అధునాతనంగా సాంకేతికంగా నేటి సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా నవీకరించి సకల సదుపాయాలు, సౌకర్యాలతో రూపొందించి అందించిన ఆ పాఠశాల పూర్వవిద్యార్థుల కార్యకుశలత ఎందరికో ఆదర్శనీయం అనుసరణీయం.

విలువలతో కూడిన విద్యాబోధనతో, వ్యక్తినిర్మాణ కార్యమే లక్ష్యంగా, సర్వాంగీణ వికాసవంతులైన వ్యక్తులను అందిస్తూ భవ్యభారత నిర్మాణంలో ముఖ్యభూమికను పోషిస్తున్న విద్యాభారతి – విద్యాపీఠం కార్యక్షేత్రంలో, కార్యవిస్తరణ, కార్యవికాసంలో సాధించిన ఘనకీర్తి కిరీటంలో మరో కలికితురాయి బాగులవాడ పాఠశాల.

ఎందరికో స్ఫూర్తిదాయకం బాగులవాడ శిశుమందిర్ పూర్వవిద్యార్థులు..!

## కార్పొరేట్ స్కూల్స్ లో చదివించే స్తోమత వున్నా... శిశు మందిర్ నే ఎంచుకున్నా : జిల్లా జడ్జి



శ్రీ సరస్వతీ శిశు మందిర్ మాదన్నపేటలో పోషకుల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సి. విక్రమ్ గారు హాజరయ్యారు. వక్తగా తెలంగాణ ప్రాంత గోవా సేవా ప్రముఖ్ వేంకట నివాస్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి విక్రమ్ గారు మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ వున్నా.. తన పిల్లల్ని మాత్రం శ్రీ సరస్వతీ శిశు మందిర్ లోనే చదివిస్తున్నానని తెలిపారు. విలువల ఆధారిత విద్యను సరస్వతీ శిశు మందిరాలు అందిస్తాయని, శిశు మందిరాల ప్రయాణం సమాజానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.

ఇక.. తెలంగాణ ప్రాంత గోసేవా ప్రముఖ్ వేంకట నివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు సరైన క్రమశిక్షణ, సమయపాలన మరియు సానుకూల దృక్పథంతో పాఠశాలకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ పాఠశాలకు రావడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే పిల్లల సంరక్షణ, విద్యను అందించడంలో కేవలం ఉపాధ్యాయుల పాత్రే వుండదని, తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకంగానే వుంటుందని అన్నారు. అలాగే ఇంట్లో సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలని, దీని ద్వారా పిల్లలకు సరైన విలువలు, కుటుంబ ఆధారిత విలువలు అందుతాయన్నారు. ఈ కాలంలో సెల్ ఫోన్ల వినియోగం బాగా పెరిగిపోయిందని, దీంతో పిల్లల భవిష్యత్తు కూడా ఇబ్బందుల్లో పడిపోతోందన్నారు. అందుకే దీని విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువుతో పాటు పిల్లలకు ఇంట్లో మన సంప్రదాయ విలువలు, పురాణాల గురించి చెబుతూ వుండాలన్నారు. అప్పుడే ప్రయోజకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ స్వబోధ ప్రముఖ్ నైని వేంకటేశ్వర్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీమతి రాపోలు స్వాతి గారు, పాఠశాల ఆచార్యులు పాల్గొన్నారు. ★

వార్తలు

# 'స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్'
## సముద్ర తీరాల పరిశుభ్రతలో మెరిసిన విద్యా భారతి విద్యార్థులు



విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్' పేరిట తీరప్రాంత పారిశుధ్య కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలో గల విద్యా భారతి అనుబంధ పాఠశాలల విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు మరియు పాఠశాల కమిటీ పెద్దలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా ఒకే లక్ష్యంతో సమీపంలోని సముద్ర తీరాలకు తరలివెళ్ళి, బీచ్ పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని ఏరివేస్తూ విస్తృతమైన పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ సీసాలు మరియు ఇతర చెత్తను స్వయంగా ఏరివేస్తూ సముద్ర తీరాలను సుందరంగా మార్చారు.

పాఠశాలల విద్యార్థులు ఎంతో బాధ్యతాయుతంగా ఈ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని సముద్ర తీరాలను శుభ్రం చేయడం స్థానిక ప్రజలను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల సముద్రజీవులకు, పర్యావరణానికి కలిగే ముప్పును నివారించాలనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమం, చుట్టుపక్కల నివసించే ప్రజలలో సైతం పర్యావరణ పరిరక్షణ పట్ల ఎనలేని స్ఫూర్తిని నింపింది. విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను స్థానికులు మరియు పర్యాటకులు ఎంతో కొనియాడారు. సముద్ర తీరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరిలో గుర్తుచేసేలా ఈ కార్యక్రమం సాగింది.

ఈ పారిశుధ్య సమరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యా భారతి ఆంధ్రప్రదేశ్ సంఘటన కార్యదర్శి కన్నా భాస్కర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ భావనను పెంపొందించేందుకు విద్యా భారతి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ స్వచ్ఛ సాగర్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సముద్ర ప్రాంతాన్నీ మరియు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. సమాజానికి, పర్యావరణానికి ఉపకరించే ఇటువంటి పారిశుధ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావడం ద్వారా విద్యార్థులలో చిన్నతనం నుంచే సామాజిక స్పృహ, దేశభక్తి పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

విద్యా భారతి విద్యా సంస్థలు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యతనిస్తాయని కన్నా భాస్కర్ స్పష్టం చేశారు. అందుచేతనే విద్యార్థులను భావి భారత బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, సమాజసేవలో వారిని నిరంతరం మమేకం చేసేలా అనేక సేవా కార్యక్రమాలను విద్యా భారతి విస్తృతంగా చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఇటువంటి కార్యకలాపాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, తోటివారి పట్ల సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ పారిశుధ్య కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మాతాజీలు విద్యార్థులతో పాటు నేరుగా శ్రమదానంలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. పాఠశాలల కమిటీ పెద్దలు మరియు స్థానిక యువత కూడా విద్యార్థులతో చేయి కలిపి సముద్ర తీరాల పరిశుభ్రత ప్రక్రియలో చురుగ్గా పాలుపంచుకున్నారు. అంతా కలిసి ఏరివేసిన వ్యర్థాలను మరియు ప్లాస్టిక్‌ను వేర్వేరుగా సేకరించి,

స్థానిక పురపాలక పారిశుద్ధ్య వాహనాలకు సురక్షితంగా అప్పగించారు. ఈ సంయుక్త శ్రమదానం తీరప్రాంతాల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

ఈ శ్రమదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం, సముద్ర తీరాలను మరియు పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతామని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక స్పృహను చాటిచెప్పిన విద్యా భారతి యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, సమర్థవంతంగా పనిచేసిన విద్యార్థులను పలువురు ప్రముఖులు అభినందించారు. ★



**బేతంచెర్ల:–** శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాల బేతంచెర్ల లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముగ్గురు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల కమిటీ సభ్యులు. ★



**కుబీర్ :–** శ్రీ సరస్వతి శిశు మందిర్ కుబీర్ పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు ఈర్ల హన్మండ్లు రక్షాబంధన్ విశిష్టత గురించి చెప్పడం జరిగినది. విద్యార్థులు నేను నీకు రక్ష , నీవు నాకు రక్ష మనం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఈర్ల హన్మండ్లు , ఆచార్యులు G. హన్మండ్లు మాతాజీలు B. గజలక్ష్మి, D. రజిత, B. రుక్మిణి మరియు పాఠశాల పోషకులు మ్యాకల రాజేష్, దీపాయి విశాల్, M. గజ్జు మరియు నాగార్జున గార్లు పాలొనడం జరిగినది. ★



**ఉప్పుగూడ:–** ఉప్పుగూడ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# శ్రద్ధాంజలి




**శ్రీశారదాధామం:–** కట్టా యాదగిరి రెడ్డి గారు – శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం , శ్రీశారదాధామం పాఠశాల కార్యాలయ ప్రముఖ్ తేది: 08.09.2026 తెల్లవారు జామున ఆకస్మికంగా స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ శ్రీ సరస్వతీ విద్యాపీఠం శ్రద్ధాంజలి ఘటించింది. ★



ఆసిఫాబాద్ :- శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఆసిఫాబాద్ పాఠశాలలో గత 40 సంవత్సరాలుగా సేవలందించి పదవీ విరమణ పొందిన డెంగ్రే సదయ్య దంపతులను ఘనంగా సత్కరించిన ప్రధానాచార్యులు మరియు ప్రబంధకారిణి. ఈ కార్యక్రమంలో గుర్రాల వేంకటేశ్వర్, నాగుల శ్రీనివాస్, కల్లూరి సంతోష్, జంజిరాల శ్రీనివాస్, శ్రీరామ్ సత్యనారాయణ, చిప్ప రమాదేవి, సుబ్బ తిరుమల్ రావు, కల్లూరి వైష్ణవి, స్వాతి, జయగౌరి, DMHO డా॥ నాగేంద్ర పూర్వ విద్యార్థి గారు పాల్గొన్నారు.




వేదనగర్:- శ్రీ సరస్వతీ శిశు మందిర్ జోగులాంబ గద్వాల జిల్లాలోని వేదనగర్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (TRSMA) వారు "ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు"లతో సన్మానించారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో TRSMA ప్రతినిధులు, పాఠశాల యాజమాన్య సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

RNI No. : 32283
SPHOORTHY (MONTHLY)
Volume : 50 Issue : 10
October - 2026

Postal Reg. No. : D/RNP/HCD-1204/2024-26
Published on 25th of Every Month
Posted on 29th & 30th Every Month
Posting at BPC-IV Partika Channel, Nampally, Hyderabad-01




స్విస్-భాగ్యనగర్ :- 'శ్రీ సరస్వతీ విద్యా పీఠం' తరపున, 'శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్' కార్యదర్శి శ్రీ నిమిషకవి వెంకట కాశీ విశ్వేశ్వర రావు మరియు శ్రీ అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి పూణేలో ఇన్ఫోసిస్ Infosys వారి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఈ గుర్తింపు అంకితభావంతో కూడిన సేవకు, దూరదృష్టితో కూడిన నాయకత్వానికి మరియు విద్యారంగంలో 'విద్యాభారతి' ఉద్యమానికి వారు అందించిన అవిశ్రాంత కృషికి నిదర్శనం అని స్విస్ ప్రధానాచార్యులు తెలియజేశారు.




శ్రీ రామకృష్ణ విద్యాలయం:- దక్షిణ మధ్య క్షేత్ర ఖేల్ కూద్ (Dakshina Madhya Kshetra Khel Khoodh) పోటీలలో రోప్ మల్లఖాంబ్ (Rope Mallakhambh) ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన ఖమ్మం శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాల, అండర్-14 విభాగంలో ద్వితీయ (రెండవ) స్థానంలో నిలిచింది.